జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 28 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 143 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: ఏకాదశి - 11:36:40 వరకు నక్షత్రంజ్యేష్ఠ - నిండా రాత్రి వరకు కరణంవిష్టి - 11:36:40 వరకు, బవ - 24:48:56 వరకు పక్షంశుక్ల యోగంబ్రహ్మ - 21:08:49 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

**ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన భరోసా**
**చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయం**

న్యూఢిల్లీ,జులై 27(ప్రజాజ్యోతి): నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన మిగతా 2లో..

## త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ..

రూ.10, రూ.20 నోట్ల ట్రయల్స్ ముద్రణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ,జులై27(ప్రజాజ్యోతి): దేశంలో ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రూ. 10, రూ. 20 విలువ కలిగిన ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రయోగాత్మకంగా పరీక్షించేందుకు భారత రిజర్వ్ మిగతా 2లో..

# కోర్టులనే ధిక్కరిస్తారా!?



## హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

### పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం
### ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు
### లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ
### కోర్టులంటే గౌరవం ఉందంటూ రంగనాథ్ క్షమాపణలు

**హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తుల పరిరక్షణ ఏజెన్సీ కమిషనర్ ఏవీ రంగనాథ్ వైఖరిపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. మల్కాజ్‌గిరి మండలం లోతుకుంటలోని వివాదాస్పద భూముల్లో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి కూల్చివేతలకు పాల్పడ్డారన్న పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, చట్టాన్ని, కోర్టు ఆదేశాలను పదేపదే ధిక్కరించడంపై మండిపడింది. ఈ క్రమంలో హైడ్రా సారథ్యం నుంచి రంగనాథ్‌ను వెంటనే తప్పించి, ఆయన స్థానంలో ఐజీ స్థాయి కలిగిన ఐపీఎస్ అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో సంచలనంగా మారింది.**

హైదరాబాద్,జూలై27(ప్రజాజ్యోతి): హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూములకు సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన మిగతా 2లో..

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సర్కార్ అండ?

- న్యాయపరమైన పోరాటానికి సిద్ధం అవుతున్న ప్రభుత్వం
- న్యాయ కోవిదులతో చర్చించి అప్పీల్ చేసే అవకాశం
- హైడ్రాను రద్దు చేయాలని బీజేపీ డిమాండ్



హైదరాబాద్,జూలై27(ప్రజాజ్యోతి): హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ మిగతా 2లో..

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

### బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్,జూలై27(ప్రజాజ్యోతి): వరుస వివాదాల నేపథ్యంలో హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేయడంపై బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. రంగనాథ్ మీదున్న 63 కోర్టు ధిక్కరణలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నత న్యాయ స్థానం ఇన్ని ఉల్లంఘలనకు పాల్పడుతున్న అధికారిని ఇంకా కొనసాగిస్తే రూల్ ఆఫ్ లా అదుపు తప్పుతుందని, రంగనాథ్ స్థానంలో మిగతా 2లో..



## ఉభయసభల్లో గందరగోళం

- పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన
- మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు
- గందరగోళం మధ్యే పేపర్ లీకేజ్ సవరణ బిల్లు
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్
- విపక్ష సభ్యుల ఆందోళనతో సభ వాయిదా
- ఆందోళనల నడుమే లోక్‌సభ వాయిదా
- పేపర్ లీకుల బిల్లుపై సభలో నేడు చర్చ

న్యూఢిల్లీ,జూలై27(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. మిగతా 2లో..

## కేంద్రం హామీలు బుట్టదాఖలు

- కేసుల ఎత్తివేతపై కదలిక లేని ఉత్తర్వులు
- ఇలాగే వ్యవహరిస్తే మళ్లీ ఆందోళనలు
- న్యాయసాయం కోసం సాక్షి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్
- కాక్రోచ్ జనతాపార్టీ నేతల వెల్లడి

న్యూఢిల్లీ,జూలై27(ప్రజాజ్యోతి): నిరసనకారులపై పోలీసు చర్యలు కొనసాగుతున్నాయని, కేసుల ఉపసంహరణనపై కేంద్రం తమకు ఇచ్చిన మాటను ఉల్లంఘిస్తోందని 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆరోపించింది. మళ్లీ దేశవ్యాప్త నిరసనలు ప్రారంభిస్తామని హెచ్చరించింది. కేంద్ర విద్యశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత సీజేపీ తన నిరసనను విరమించింది. కేంద్రంతో చర్చల సమయంలో విద్యార్థులపై కేసులు ఎత్తివేతపై కేంద్రం అంగీకరించిందని సీజేపీ చెబుతోంది. కేసులు విత్ డ్రా చేయకుపోతే నేటి నుంచి మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదుపులోకి తీసుకున్న విద్యార్థులను విడుదల చేయాలని మరియు వాలంటీర్లపై నిఘా, వేధింపులను ఆపాలని సీజేపీ మిగతా 2లో..

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కేసీఆర్ పరామర్శ

### ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ సీఎం

హైదరాబాద్,జూలై27(ప్రజాజ్యోతి): మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు ఎర్రవెల్లిలోని నివాసం నుండి బయలుదేరి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేసీఆర్ యశోద మిగతా 12లో..



## సింగరేణిని భ్రష్టు పట్టించిన కేసీఆర్

**కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**



న్యూఢిల్లీ,జూలై27(ప్రజాజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం మిగతా 12లో..

## కృష్ణా జలాల్లో వాటాకు ఏపీ డిమాండ్

### బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేసిన ఏపీ
### విచారణను సెప్టెంబర్‌కు వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,జూలై27(ప్రజాజ్యోతి): కృష్ణా జలాల్లో వాటాకు సంబంధించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం కేసును పరిశీలించింది. సుదీర్ఘ విచారణ చేయాల్సి ఉన్నందున.. ఈ కేసును ప్రత్యేక బెంచ్ ముందు విచారణకు నివేదిస్తామని వెల్లడించింది. అనంతరం తదుపరి మిగతా 12లో..



## క్షీణిస్తున్న అమెరికా.. ఎయిర్‌డిఫెన్స్ మిస్సైల్స్!!

### తాత్కాలికంగా యుద్ధం వాయిదా పేరుతో వెనుకడుగు



న్యూఢిల్లీ,జూలై27(ప్రజాజ్యోతి): ఇరాన్‌పై మరింత విస్తృత స్థాయి దాడులు నిర్వహించాలన్న ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పశ్చిమాసియాలో తమకున్న వైమానిక రక్షణ క్షిపణులు తగ్గిపోతున్నట్లు పెంటగాన్ అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం ఒకవేళ ఇరాన్‌పై విస్తృత దాడులకు పాల్పడితే పేట్రియాట్ యాంటీ మిస్సైల్ ఇంటర్‌సెప్టర్లు తగ్గిపోతాయని, అప్పుడు అమెరికా సైనికులు, మిగతా 12లో..

## తెరుచుకోనున్న హర్మూజ్ జలసంధి

**ఇరాన్, ఒమన్ మధ్య సాగుతున చర్చలు**
**టెహ్రాన్ వెళ్లిన ఒమన్ ప్రతినిధుల బృం**
**ఇరాన్ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ దాడి**
**నావికుడు మృతి, మరొకరికి గాయాలు**
**ప్రతీకారం తీర్చుకుంటామన్న టెహ్రాన్**

న్యూఢిల్లీ,జూలై27(ప్రజాజ్యోతి): ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మళ్లీ తెరిచే అంశంపై ఇరాన్, ఒమన్ మిగతా 12లో..

# సంపాదకీయం

## జవాబుదారీతనం కోల్పోవడంతోనే ప్రజా ఉద్యమాలు!

దేశంలో యువత తక్షణ స్పందన కోరుకుంటోంది. సమస్యలపై తక్షణ చర్యలను కోరుతోంది. రాజకీయ నాయకులు లేదా పాలకులు సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతు న్నారు. కావాలనే తాత్సారం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో తీవ్ర నిరాశా, నిస్పృహలు ఉన్నాయి. ఏ సమయంలో చేయాల్సిన పనిని అప్పుడే చేయడం లేదు. నాన్చివేత ధోరణి కారణంగా దేశం అడుగు ముందుకు వేయడం లేదు. జిఎస్టీని తీసుకుని వచ్చి గొప్పలు చెప్పారు. ప్రజలు దీనికి బలవుతున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు జిఎస్టీ శ్లాబ్‌లను తగ్గించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఆహార ధరలు పెరుగుతున్నా పట్టింపు లేదు. మందుల మాఫియాను అరికట్టడం లేదు. అవినీతి వేళ్లూనుకుని పోయింది. అయినా పట్టించుకోవడం లేదు. ఇలా ఒకటేమిటి అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ పట్టించుకోక పోవడం వల్లనే ..నీట్ పేపర్ లీక్ తరవాత యువత ఉద్యమించింది. ఇది మొదలూ కాదు..అంతం కూడా కాదని పాలకులు గుర్తించాలి. ఇంతటితో ఇక పీడ విరగడ అయ్యిందని పాలకుల భావిస్తే అంతకుమించి మూల్యం చెల్లించుకో తప్పదు. యువత బొద్దింకలుగా మారి దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టే పరిస్థితి ఎందుకొచ్చిందని ఆత్మపరిశీలన చేసుకోవాలి. పార్లమెంట్ జరుగుతోంది. అయినా సమస్యలపై చర్చించడం లేదు. ఆరోరోజు కూడా విపక్షాలు ప్రధాని మోడీ, అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ సభాసమయాన్ని వృధా చేస్తున్నాయి. ఇది ప్రజల సమయం, ప్రజలు ఇచ్చిన అధికారం అని గుర్తించాలి. ఇలాగే చేస్తూ పోతే..పార్లమెంటులో గబ్బిలాల్లా ఏళ్ల తరబడి పట్టుకుని వేళ్లాడుతున్న నేతలను కూడా తొలగించడానికి ఉద్యమించక తప్పదేమో. ప్రశ్నపత్రాలు లీక్ కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో అనేక సందర్భాలలో జరిగాయి. దశాబ్దాల క్రితం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేసిన ఉదంతాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పుడే ఎందుకింత ఉద్యమం జరిగిందంటే కారణం యువతలో ఉన్న ఆక్రోశమని గుర్తించాలి. నాయకుల తీరుపట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరాశా నిస్పృహలు పెరిగిపోతున్నాయని గ్రహించాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే మూల స్తంభాలు తమ బాధ్యతల నుంచి దూరం జరగడం కూడా ప్రస్తుత దుస్థితికి కారణం.చట్టసభల్లో సమస్యలపై చర్చించి, వాటికి పరిష్కారం చూపడం లేదు. అసలు సమస్యలనే గుర్తించడం లేదు. ఇకవాటిపై చర్చల గురించి ఆలోచన తరవాత. ప్రధాన ప్రతిపక్షం సమస్యలపై చర్చ చేయకుండా సభను స్తంభింప చేయడం మాత్రమే చేస్తోంది. అధికార పక్షం ప్రజల సమస్యలకు జవాబు ఇవ్వండ లేదు. కేవలం తమ స్వప్రయోజనాల కోసం పార్లమెంటును నడపుతున్నారా అన్న భావన కులుగుతోంది. బొద్దింకలు చేపట్టిన ఆందోళన విరమణతో ప్రస్తుత సమస్య తాత్కాలికంగా సమసిపోతే పోవచ్చు. కానీ ప్రధాన వ్యవస్థలు తమ బాధ్యతను గుర్తించి మెలగని పక్షంలో మరో సమస్య వచ్చినప్పుడు ఆందోళనలు ఇంతకు మంచి ఊపందుకుంటాయి. మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉన్నందువల్లే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం. దానిని బలహీనపరచడమంటే ప్రజాస్వామ్యం మనుగడే ప్రమాదంలో పడుతుంది. వ్యవస్థలకు వ్యతిరేకంగా కాకుండా వాటిల్లో జవాబుదారీ తనాన్ని తీసుకురావడానికి పోరాడవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది. కాక్రోచ్ జనతా పార్టీ కోరుతున్నది అదే కనుక నేతలు తమ పద్ధతిని మార్చుకుంటే మంచిది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు కూడా ఇప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక సామాన్యుడైన అభిజీత్ దీప్కే ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీ వెనుక నిలబడడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలు ఓ రకంగా తమ ఉనికిని కోల్పోయానే చెప్పాలి. వారు చేయాల్సిన పనిని వారి పార్టీలు చేయలేకపోయాయి. ఈ దుస్థితి ఎందుకొచ్చిందో రాజకీయ పార్టీలు ప్రశ్నించుకోవాలి. సామాన్య ప్రజలు చేపట్టిన ఆందోళనకు దిగి రావాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో పాలకులు కూడా గ్రహించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను, ప్రత్యర్థులను భయపెడుతూ ఎంతో కాలం మనుగడ సాగించలేమని పాలకులు గుర్తించాలి. ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలను ఆచరించి అమలు చేస్తామన్న నమ్మకాన్ని పాలకులు ప్రజల్లో కల్పించాలి. . పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన తరవాతనే కేంద్ర ప్రభుత్వ పెద్దలు అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు. సోషల్ మీడియా ఇంతలా విస్తరించిన ఈ కాలంలో ఏ విషయాన్ని కూడా దాచిపెట్టలేమని ప్రభుత్వాలు, ప్రధాన పార్టీలు గుర్తించాలి. ముఖ్యంగా యువతలో పేరుకుపోతున్న నిరాశా నిస్పృహలకు సమాధానం చెప్పాలి. పార్లమెంటులో ఎప్పటికప్పుడు ప్రధాన సమస్యలపై అర్థవంతమైన చర్చలు సాగాలి. సమస్యలు పరిష్కారం అయ్యేలా తక్షణ చర్యలకు పూనుకోవాలి. దాశాబ్దాలుగా సమస్యలను నానపెడుతూ మరిని కొత్త సమస్యలకు కారణం కారాదు. అలాగే పాలకులు విలాసాలు వీడాలి. ప్రజల సొమ్మకు జవాబుదారీ తనాన్ని అలవర్చుకోవాలి. జల్సాలు చేసేందుకు చేసే ప్రయత్నాలను ఇప్పటికైనా ముగించాలి. లేదంటే ఏ చిన్న సంఘటన జరిగినా ఆందోళనలు మరింత ఉదీథంగా పుట్టుకురావొచ్చు. ఇప్పుడున్న నేతలు ఎవరినీ ప్రజలు ఎవరినీ నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది. దానిని అధిగమించకపోతే పాలకులకు ఎదురుదెబ్బలు తప్పవు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సర్కార్ అండ?

మొదటిపేజీ తరువాయి..

పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని అభిప్రాయ పడింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని సమాచారం. ఇదిలావుంటే హైదరాడ్రాను రద్దు చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. రాష్ట్రంలో హైడ్రాను నిషేధిస్తే పేదల ఇళ్లు సురక్షితంగా ఉంటాయని తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, ఎంఐఎం కనుసన్నల్లో హైడ్రా నడిచిందని విమర్శించారు. ఫాతిమా కాలేజీ, బడాబాబుల జోలికి హైడ్రా వెళ్లడంలేదని గుర్తు చేశారు. తొలి నుంచి పేదల ఇళ్లే హైడ్రా టార్గెట్ చేసిందని మండిపడ్డారు. హైడ్రాను రద్దు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాలను ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు స్వాగతించాయి.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి..

ఐజీ స్థాయి అధికారిని నియమించాలని హైకోర్టు తెలిపిందన్నరు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంపదెబ్బలాంటిదన్నారు. రేవంత్ రెడ్డికి ఏ మాత్రం కూడా తెలంగాణను పరిపాలించే నైతిక అర్హత లేదని ఇవాళ హైకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా తేలిపోయింది. లక్షమంది పోలీసులున్న ఈ రాష్ట్రంలో హోంమంత్రి అయిన సిఎం హైకోర్టు స్థానిక పోలీసులెవరూ కూడా తెలంగాణ ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడలేరు. అందుకు ఆర్మీ అధికారులను ఆదేశించింది.. అంటే అసలు మీకు ఇక నైతిక హక్కు ఎక్కడుందని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేతల ప్రభుత్వం. విధ్వంసకర ప్రభుత్వం. లగచర్లలో, వెలుగుమట్లలో నాశనం చేశారు. సున్నం చెరువు పేరుతో, బహదూర్ గూడ పేరుతో, లోతుకుంటలో ఎక్కడ చూసినా విధ్వంసమే. ఆ విధ్వంసం చేస్తూనే మరోవైపు పేదల భూములను మీ సొంత సోదరులు, మీ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కబ్జాలు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# కోర్టులనే ధిక్కరిస్తారా!?

మొదటిపేజీ తరువాయి..


హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట ప్రైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

# ఉభయసభల్లో గందరగోళం



మొదటిపేజీ తరువాయి..

దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు



కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి.. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి సభ దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి. అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద్' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీట్ సహా పలు పరీక్షల పేపర్‌లు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.

విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. పేపర్ లీకులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేలా 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్ట సవరణ బిల్లు ఇవాళ లోక్‌సభ ముందుకు వచ్చినా.. బిల్లుపై చర్చించడం సాధ్యం కాలేదు. ఓ వైపు విపక్షాల ఆందోళనలు కొనసాగుతుండగానే.. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సోమవారం ఉదయం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభమైన వెంటనే.. ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభను అడ్డుకున్నారు. దీంతో మరోసారి స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 5 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా చర్చ చేపట్టకుండా విపక్షాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో సభను నేటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. పేపర్ లీక్ బిల్లు (సవరణ) చర్చకు రాకుండా విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. ఈ బిల్లుపై సభలో మంగళవారం చర్చించి.. అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు.

మొదటిపేజీ తరువాయి..

# కేంద్రం హామీలు బుట్టదాఖలు

మొదటిపేజీ తరువాయి..

డిమాండ్ చేసింది. నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోందని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయసహాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది. తమకు ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవట్లేదని ఆరోపించారు. పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమోదైన కేసులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు. కానీ, ఇంతవరకూ విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ కేసుల గురించి న్యాయవాదులను సంప్రదిస్తున్నామని సౌరవ్ పేర్కొన్నారు. తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కేంద్రానికి మరోసారి గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. రేపటిలోగా దేశవ్యాప్తంగా ఆందోళన కారులపై నమోదైన అన్ని కేసులు ఉపసంహరించు కోవాలని.. నిర్బంధంలో ఉన్న నిరసనకారులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, మరియు బీజేపీ పాలిత లేదా బీజేపీ ఢిల్లీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు లేదా పోలీసు బలగాలు కొత్త కేసులు నమోదు చేయకూడదని సీజేపీ డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో మళ్లీ నిరసనలో కూర్చుంటామని కేంద్రానికి అల్టిమేటం జారీ చేసింది. కేసులు ఎత్తేస్తామనే హామీని లిఖితపూర్వకంగా తమకు బుధవారం లోగా ఇవ్వాలని సీజేపీ కోరింది. సోమవారం నాడు సీనియర్ సుప్రీం కోర్టు న్యాయవాది మరియు ఎస్పీ రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో, సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించిన తర్వాత జూలై 25న ఆందోళనను విరమించుకున్నామని, అయితే ఆందోళన తగ్గుముఖం పట్టిన కొద్దీ విద్యార్థులను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకుంటారని తాము ముందే ఊహించామని తెలిపారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

### విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలసత్వం
### యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖ అప్పగించాలి
### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్

హైదరాబాద్,జులై 27(ప్రజాజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థి, యువత జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. మరోవైపు యువత ఎన్నికల్లో పోటీ చేసేలా వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కొత్త డ్రామా షురూ చేశారని విమర్శించారు. ఈ క్రమంలో విద్యాశాఖ వైఫల్యాన్ని అంగీకరిస్తూ యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖను



కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖ, హోంశాఖ, న్యాయశాఖ తదతర శాఖలను సిఎం సమర్థంగా నిర్వహించలేకపోతున్నారని ఆయన మీడియా సమావేశంలో మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఖర్గేను తీసేసి యువనేతను ఎన్నుకోవచ్చు కదా..? అని ప్రశ్నించారు. భాజపా జాతీయ అధ్యక్షుడిగా యువ నాయకుడు నితిన్ నబీన్‌ను చేశామని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని డైవర్ట్ చేయడానికే.. 21 ఏళ్లకు పోటీ అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు. యువతకు నిరుద్యోగ భృతి, స్కూటీ, రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడికి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి... విద్యా శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి నిజాయితీ చాటుకున్నారని, తెలంగాణలో రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించకుండా తాత్సారం చేస్తున్న రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. విద్యార్థులు, యువత జీవితాలతో చెలగాటమాడు తున్న రేవంత్ రెడ్డి సర్కార్ క్యాండిల్ ర్యాలీలు చేయడం సిగ్గుచేటని, భవిష్యత్తులో అదే క్యాండిల్‌తో విద్యార్థులు, యువత వారిని తగలబెడతారన్నారు. ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో విదేశీ హస్తం ఉందని ఆరోపించారు. యువత, కాంగ్రెస్ నిరసనలతో కేంద్రం దిగి వచ్చిందనే మాటలు అవాస్తమన్నారు. యువతకు 21 ఏళ్లకే ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలన్న రేవంత్ వ్యాఖ్యలను రాంచందర్‌రావు ఖండించారు. ఎన్నికల వయోపరిమితిపై నిర్ణయం తీసుకునే అధికారం సీఎంకు లేదని, ఈ అంశం కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందన్నారు. యువతను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు.

# శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

# త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ..

మొదటిపేజీ తరువాయి..

బ్యాంక్ (ఆర్బీఐ) చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. ఈ ప్రయోగాల్లో భాగంగా రూ. 10, రూ. 20 డినామినేషన్లలో వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను ఆర్బీఐ జారీ చేయనుంది. భారతీయ



వాతావరణ పరిస్థితుల్లో ఈ నోట్ల మన్నిక, పనితీరును పరిశీలించడమే ఈ క్షేత్రస్థాయి పరీక్షల ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగాలు విజయవంతమైతేనే, వీటిని దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంపై తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే, ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రవేశపెడుతున్నంత మాత్రాన ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లను రద్దు చేసే ప్రతిపాదన ఏదీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగితపు నోట్లతో పాటే పాలిమర్ నోట్లు కూడా సమాంతరంగా చెలామణిలో ఉంటాయని మంత్రి వివరించారు. సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటాయని, ఇవి సులభంగా పాడవవని ఆర్బీఐ పేర్కొంది. ముఖ్యంగా తక్కువ విలువ కలిగిన నోట్లు త్వరగా చిరిగిపోతుండటంతో, వాటిని తరచూ మార్చాల్సి వస్తోంది. పాలిమర్ నోట్ల వినియోగం వల్ల ముద్రణ మరియు నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

**DOCUMENT LOST**

I, Sri Soyam Bapurao, S/o Soyam Nago Rao, aged about 57 years, Occupation: Social Worker, residing at H. No. 1-57/1, Village Ghanpur Naguguda, Boath Mandal, presently residing at Vagdevinagar, Adilabad District, hereby inform the general public that my Original Registered Sale Deed Document No. 7165/2020 and Mortgage Deed Document No. 908/2021, registered at SRO Adilabad, pertaining to Plot No. 235, admeasuring 756.22 Sft.= 84.02 Sq. Yards in Sy. Nos. 162/A (162/1) and 162/2/1, situated at Village & G.P. Mavala, Adilabad, were lost/misplaced on 20-07-2026 while proceeding from my residence to a Xerox Centre. Despite my best efforts, the documents could not be traced.

**DOCUMENT LOST**

I, Mr. Kadam Ashok Nagorao, S/o Nagorao Kadam, residing at H. No. 3-4, Shantapur Village, Gudihathnoor Mandal, Adilabad District - 504308, hereby inform the general public that my original Passport bearing No. AG915633, issued by the Regional Passport Office, Hyderabad on 10-09-2025, has been lost/misplaced on 05-07-2026 at Shantapur Village, Gudihathnoor Mandal, Adilabad District.
Despite diligent search, the passport could not be traced.

Place: Adilabad
Dated: 24-07-2026

## గోమాత సన్మాన్ అభియాన్ విజయవంతం

- గోమాతను జాతీయ మాతగా ప్రకటించాలి
- త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయం దేవాలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు భవాని సతీష్
- మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు 70 వేల సంతకాలతో వినతిపత్రం



**మంచిర్యాల, జూలై 27 (ప్రజా జ్యోతి) :** గోమాత సన్మాన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గోమాతను జాతీయ మాతగా ప్రకటించాలని త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయం దేవాలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు భవాని సతీష్ కోరారు. ఇందుకు సంబంధించి సేకరించిన 70 వేల సంతకాలతో కూడిన వినతిపత్రంను సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు అందజేశారు . మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయంలో సోమవారం నిర్వహించిన "గోమాత సన్మాన్ అభియాన్" సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా జరిగిందిని , గో సంరక్షణకు మద్దతుగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సేకరించిన సుమారు 70 వేల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చినట్లు ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు భవాని సతీష్ తెలిపారు . గోమాతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జాతీయ మాతగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోవు భారతీయ సంస్కృతికి ప్రతీక అని, గోవు సంరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. "గోవు బ్రతికితేనే భూమి బ్రతుకుతుంది. భూమిపై మానవ జీవనం కొనసాగాలంటే గోవు సంరక్షణ అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. గో ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని, భారతీయ సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని వివరించారు. శ్రీకృష్ణుడు గోవులను మేపిన విషయాన్ని, శ్రీరాముడు గోరక్షణకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని, ఛత్రపతి శివాజీ మహారాజ్ చిన్న వయస్సులోనే గోవులను రక్షించిన చరిత్రను గుర్తు చేస్తూ, ఆ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ గో సంరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆవు నుంచి లభించే పంచగవ్యాలు మానవాళికి ఎంతో మేలు చేస్తాయని, హిందూ సంప్రదాయం ప్రకారం గోమాతలో 33 కోట్ల దేవతలు కొలువై ఉంటారని పేర్కొన్నారు. గోమాతతో పాటు హిందూ దేవాలయాల పరిరక్షణ కూడా అందరి బాధ్యత అని అన్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములై గోమాతకు జాతీయ మాత హోదా కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయం గురువు భవాని సతీష్, హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి కర్ణకంటి రవీందర్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గోసేవ సంయోజక్ వేముల హరిప్రసాద్, విశ్వనాథ ఆలయ మాజీ చైర్మన్ దొంతుల ముకేశ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్షక్ ప్రముఖ్ దూట రాజా సమయ్య, రాజేందర్, నాగారపు సంతోష్, మందమర్రి హిందూ ఉత్సవ సమితి సభ్యులు, సుమారు 100 మంది మహిళా సేవకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మంచిర్యాల గురుకుల విద్యార్థినులకు పీజీ సీట్లు

- ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని కళాశాలలోని ఇతర విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని
- కళాశాల ప్రిన్సిపాల్ డా. రామక పాండురంగ శర్మ





**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఎంపికై కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. కళాశాలకు చెందిన జాడె ప్రతిమ (ఎం.జెడ్.సి.) ఎం.ఎస్సీ బయోకెమిస్ట్రీ, అజ్మీరా మనీషా (ఎం.పి.సి.) ఎం.ఎస్సీ మ్యాథమెటిక్స్, భూక్య ఉషారాణి (బి.జెడ్.సి.) ఎం.ఎస్సీ కెమిస్ట్రీ కోర్సుల్లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. రామక పాండురంగ శర్మ విద్యార్థినులను అభినందించి, వారి విజయాన్ని ప్రశంసించారు. ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని కళాశాలలోని ఇతర విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో పీజీ సీట్లు సాధించేలా కృషి చేయాలని ఆయన సూచించారు. అధ్యాపకులు కూడా ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు ఉన్నత విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.

## మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాను

మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా సుధామల్ల హరికృష్ణ



**మంచిర్యాల, జూలై 27 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా సుధాముల్ల హరికృష్ణ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమిస్తూ సోమవారం జాబితాను విడుదల చేసింది .మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నియమితులైన సుధాముల్లా హరికృష్ణ ఈ సందర్భంగా మత్లదుట, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలను పార్టీకి చేరువ చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావును లక్ష మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావుకు, మాజీ జిల్లా అధ్యక్షురాలు సురేఖమ్మకు హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, నగర మేయర్ మధుకర్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని హరికృష్ణ అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఈ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోదా?

- సర్కార్ భూములు తమ వేనంటూ కోర్టు ను ఆశ్రయిస్తే - తెలిసి చోద్యం చూస్తున్న స్థానిక నాయకత్వం





**ఖానాపూర్ జూలై 27(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం పరిసర ప్రాంతాల్లో ఉన్న సర్కార్ భూములపై కన్నేసిన కొంతమంది స్వార్థ స్థానిక నాయకులు కోర్టును ఆశ్రయించి అభివృద్ధి నిరోధకులుగా మారుతున్న, ఇది పక్కా ప్రభుత్వభూమే నని బహిర్గతంగా తెలుసున్నా కూడా ఇతర నాయకులు పట్టించకపోవడంతో, స్థానికులకు పట్టణ అభివృద్ధిపై ఎంత శ్రద్ధ ఉందో తెలిసిపోతుందని పలువురు విమర్శిస్తున్నారు ఇటు ప్రభుత్వ అధికారులు స్థానిక తహసిల్ మండల పరిషత్ ఇతర శాఖలకు చెందిన అధికారులు సైతం ఇవి తమ సంస్థకు చెందిన ఆస్తులని ఉన్న నాయకత్వానికి లోబడా? లేక కక్కుర్తి పడో ఆస్తులను స్వాధీనం చేసుకోకపోవడం దురదృష్టకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఖానాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి తర్లపాడు రహదారిలో సుమారు 3 న్నర ఎకరాల పైచిలుకు పెద్ద గిర్ని పాత గిరిని అని (శతాబ్దం క్రితం కదం గడ్డం నారాయణరెడ్డి ప్రభుత్వం భూమి లీజు తీసుకొని అప్పట్లో పెద్ద రైస్ మిల్ కట్టారని పూర్వీకులు అన్నారు) పిలువబడే భూమి అప్పట్లో ప్రభుత్వం సీజ్ చేసి ఇది ప్రభుత్వ ఆస్తిఅని గోడపై రెవెన్యూ అధికారులు బోర్డు రాశారు దశాబ్దాలు గడిచిన దాన్ని స్వాధీన పరుచుకోవడం లేదు. ఇక్కడ కూడా ఒక బడా నాయకులు ఈ భూమి తమదే అంటూ కోర్టు ఆశ్రయించినట్లు తెలిసింది ప్రభుత్వ భూమిని రెవెన్యూ శాఖ అధికారులు రాసిపెట్టిన అనంతరం కూడా దాన్ని స్వాధీనంపర్చకపోవడం ఇందులో అంతర్యమేమిటో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు అదేవిధంగా శాంతినగర్ తిమ్మాపూర్ శివారు నడిబొడ్డులోని పాత దావకానగా నిలబడే భూమిని ఓ ప్రవేటు వ్యక్తులు స్వాధీనం చేసుకోవడానికి కోర్టు నాశ్రయించగా గత దశాబ్దాలుగా తిమ్మాపూర్ వి డి సి కోర్టుల చుట్టూ తిరిగి ప్రభుత్వ భూమిఅని, ప్రైవేట్ వ్యక్తులది కాదని స్థానిక మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో బోర్డ్ బిగించారు. ప్రస్తుతం ఆ బోర్డు కొన్నాళ్ల అనంతరం ఎవరు పీకేశారు తెలియదు దీంతో ఆస్థలం కూడా స్వాధీనపరచుకోలేక వెక్కిరిస్తుంది మరో సదర్మాట్ కెనాల్ కు చెందినది గా రైతుల ఆయకట్టు ఇరిగేషన్ కార్యాలయం దశాబ్దాల తరబడి నిర్వహించిన దాన్ని కూల్చేసిన తదుపరి టెండర్లు సైతం ప్రభుత్వ పరంగా పిలిచి భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభింపజేశారు. తిన్నగా నాలుగు చోట్ల పిల్లర్ల పనులు కాంట్రాక్టర్ ప్రారంభించే దశలో ఈ భూమి మాదేనని ఓ వ్యక్తి కోర్టు ద్వారా స్టే తేవడంతో ఆ పని కాస్త ఆగిపోయి దిష్టిబొమ్మలా కనబడుతుంది ఇది మరీ విడ్డూరంఅని స్థానికులు విమర్శిస్తున్నారు దశాబ్దాల తరబడి ఒక నీటిపారుదల కార్యాలయం నిర్వహించి దాని కూల్చి కొత్తగా కార్యాలయం కట్టే దశలో భూమి నాదేనని సదరు వ్యక్తి కోర్టు నాశ్రయిస్తే దానికి సంబంధించిన పత్రాలు డాక్యుమెంటు ఆ శాఖ కార్యాలయంలో లేకపోవడం ఆశ్చర్యకరం తోపాటు ఇందులో ఏమైనా అవినీతి జరిగిందేమోనన్నా కోణంలో అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా గతంలో ఇక్కడ

గల ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వాహకులు గ్రామ అభివృద్ధికి ఇచ్చిన రెండు ఎకరాల భూమి సైతం ఓ వ్యక్తి తమదేనంటూ కోర్టు ద్వారా పోరాటం జరుపుతున్న దాన్ని, ఛాలెంజ్ చేసి అభివృద్ధి కమిటీ పోరాటం సాగిస్తున్న ఎటు తేలకపోవడం కోసమెరుపు. ప్రస్తుతం ఈ మూడు చోట్ల గల భూములు కోట్లాది రూపాయల విలువ చేసేవి కాగా వీటిపై దృష్టి సారించి స్థానిక నాయకత్వం. మండల స్థాయి రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర శాఖల పరంగా ప్రభుత్వ అధికారులను నిలదీసి స్వాధీన పర్చు కోవడంలో చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శలు ఉన్నాయి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు వివిధ వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు యువజన సంఘాలు సమస్యలు లేవనెత్తక మౌనంగా ఉండడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

**పట్టణ అభివృద్ధి కోసం పార్టీలు వీడి ఏకం కావాలి :** ఖానాపూర్ నియోజకవర్గం గత అనేక దశాబ్దాలుగా ఎస్టి రిజర్వుడుగా ఉండడంవల్ల ఖానాపూర్ పాత తాలూకాలో సరైన నాయకత్వం లేక ఆది నుంచి ఉట్నూర్, లక్షట్టిపేట ఆసిఫాబాద్, పాత తాలూకాల వ్యక్తులు అసలు నియోజకవర్గానికి సంబంధంలేని వ్యక్తులు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కాబడి ఆయా ప్రాంతాల అభివృద్ధితో పాటు తమ ప్రాంతాల అభివృద్ధి సొంత స్వార్థం కోసం పనిచేశారన్నా విమర్శ ఉంది వాళ్ళ స్వార్థం ఒక దశలో తప్పు లేకున్నా వారిని ప్రశ్నించే దమ్ము ఖానాపూర్ పాత తాలూకా వాసులకు లేకపోవడం ఆది నుంచి చేసుకున్న దురదృష్టం, కాగా పక్క నియోజకవర్గంలోని అతిరథ మహారథులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర,కేంద్ర మంత్రులుగా ఎదిగిన ఈ ఖానాపూర్ తాలూకాను పట్టించుకోవడం గమనార్హం గత దశాబ్ద కాలం క్రితంనిర్మాణం అయిన బాధనకుర్తి బ్రిడ్జి కోసం అంతకు పూర్వం స్థానిక అధికారుల సాయి నుండి డివిజన్ అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లకు, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి డివిజన్ జిల్లా కేంద్రస్థాయిలోని ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు జిల్లా పరిషత్ చైర్మన్లు ముఖ్యమంత్రులకు సైతం వినతించి, కొందరు వ్యక్తులు ధర్నాలు రాస్తారోకోలు చెప్పులు ధరించకుండా దీక్షలు చేసిన ఆ ప్రాంతం నాయకులు ఈ ప్రాంతం అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారన్నది స్థానికులు వాపోతున్న పచ్చి నిజం అన్నది వాస్తవమేనని ఈ తరం స్థానిక నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. సరే అవన్నీ పట్టించుకోకపోగా ఇటీవల పాత తాలూకా రైతులకు జీవనాధారమైన సధర్మాట్ బ్యారేజ్ నిర్మాణాన్ని సైతం ఇటీవల తన్నుకు పోయిన కల్లప్పగించిన ఈ ప్రాంత నాయకులు ఇప్పటికైనా మార్పు చెంది ఖానాపూర్ పాత తాలూకాకు సంబంధించిన ఖానాపూర్,కడెం, పెంబి దస్తురాబాద్, మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు బదులకు సొంత భవనాలు ఏర్పాటు చేసుకొని, మండలానికి ఒక జూనియర్ కళాశాలలతో పాటు ఖానాపూర్ కేంద్రంగా ఒక మహిళ కళాశాల, మరో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసుకొని ఈ ప్రాంత ప్రజలకు నిరుద్యోగ వ్యవస్థ తీరేందుకు ఒక ఫ్యాక్టరీని ఏర్పరచుకోవడానికి పార్టీలకతీతంగా, వివిధ వామపక్ష విప్లవ పార్టీలు సైతం పాత తాలూకా వాసులు ముక్తకంఠంతో ఇప్పుడున్న నాయకులు నిస్వార్థంగా పని చేయాలని కోరుతున్నారు.

# గోడల పంపు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### మండల పార్టీ అధ్యక్షులు జంగిల్ శంకర్ వెల్లడి



**ఖానాపూర్ జూలై 27 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యేవెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ ఆధ్వర్యంలో గోడల పంపు గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా సోమవారం జరిగింది. గౌవరఅధ్యక్షులుగా నాగుల శంకర్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా దాతుర్క లక్ష్మీరాజం , ఉపాధ్యక్షులుగా మాటేరి రాజ్ కుమార్ దూడ శంకర్, ప్రధాన కార్యదర్శిగా అమంద రమణ రాజ్ , గ్రామ యూత్ అధ్యక్షులుగా మోలంకాల ఆనంద్ కోశాధికారిగా అమంద సుదర్శన్ - కార్యదర్శులు సింగం రాజారాం మాస వేణి మల్లేష్ తుదిగేని శ్రీనివాస్ అధికార ప్రతినిధి కట్ల పోషన్న బీసీ సెల్ అధ్యక్షులుగా కట్ల నాగేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా చిలుముల నరసయ్య కిషన్ సెల్ అధ్యక్షులు మాస వేణి సాయ గౌడ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు పాదం రాజేశ్వర్ మామడ రాజలింగు బెజ్జారపు కాంతయ్య లు -ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ఈ సందర్భంగా ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆ విశ్వాసాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి అంకం రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజు నాయక్ తర్లపాడు సర్పంచ్ సచిన్ దిల్వార్పూర్ మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్ ఉప సర్పంచ్ లు కట్ల మల్లేష్ సార్ల నరసయ్య నాయకులు లక్ష్మీపతి గౌడ్ గాజుల గంగన్న మధిరేసత్యనారాయణ ఏఎంసి డైరెక్టర్ గంగాధర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజేందర్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారం జరగాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం




**ఖానాపూర్ జూలై 27 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయ కొండ సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,



ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబం ధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజావాణి కార్య క్రమం అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ, ఈ ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్‌లు బి.వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట కు బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలి




**జన్నారం, జూలై 27 (ప్రజాజ్యోతి) :** ఎలినినో వల్ల ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వరి పంటకు బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ తెలిపారు.సోమవారం రోజున మండల కేంద్రంలోని పొనగల్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భారీ పంటకు బదులుగా ప్రభుత్వం అందించే ఆరుతడి పంటల విత్తనాలైన కందులు పెసర్లు కొనకల్ రైతు వేదికలో అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం కావున చేసుకోవాలని కోరారు.ఒకవేళ వరి పంట వేసుకుంటే పంట చివరి దశలో నీరు సరిపోక పంట నష్టపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. కావున రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ వీరన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందు నాయక్, గుర్రం మోహన్ రెడ్డి, మంద రాజేష్, మచ్చ శంకరయ్య, ఏఈఓ లు సయ్యద్ అక్రముల్లా, లవన్, అఖిల్, దివ్య, కృషి సఖీలు రజిత, అంజలి పాల్గొన్నారు.

## నేరడిగొండలో 'చలో హైదరాబాద్' మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ




**నేరడిగొండ, జులై 27 (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో ఆగస్టు 1న నిర్వహించనున్న "చలో హైదరాబాద్ - మహాధర్నా" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నేరడిగొండ మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. నేరడిగొండలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల (బాలికలు)లో భోజన విరామ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్క మధుకర్ చేతుల మీదుగా ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సుదీర్ఘ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ 'చలో హైదరాబాద్ మహాధర్నా'ను విజయవంతం చేయడానికి మండలంలోని ఉపాధ్యాయులం దరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ నేరడిగొండ మండల గౌరవ అధ్యక్షులు జాధవ్ రాజునాయక్, వీరమల్ల రాజేశ్వర్, ఆదిలాబాద్ జిల్లా సభ్యులు గెడం జ్యోతిరామ్, గంగాభవాని, ప్రేమ్‌దాస్, కమల మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ కార్యదర్శికి ఆలయ కమిటీ సన్మానం



**ఖానాపూర్ జూలై 27 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో స్వర్ణకార సంఘ కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన తుమ్మనపల్లి లక్ష్మణ్, ఇదివరకే ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కాగా సోమవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో కమిటీ సన్మానం చేసింది ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు చక్రపాణి నరసింహమూర్తి అధ్యక్షులు అడ్డకట్ల రాజన్న కమిటీ సభ్యులు రామ్ లక్ష్మణ్ రమేష్ భీమయ్య కిషన్ డాక్టర్ రాము నాయకులు కౌన్సిలర్ నిమ్మలరమేష్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం హిందు ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా నివాసి తోట శ్రీనివాస్ నియామకం

**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి) :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో మంచిర్యాల జిల్లా నివాసి తోట శ్రీనివాస్‌ను జాతీయ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. సమాచార హక్కు చట్టం--2005 పరిరక్షణ, ప్రజల్లో అవగాహన పెంపు, పారదర్శక పాలన, జవాబుదారీతనం, అవినీతి నిర్మూలన లక్ష్యాల సాధనలో తోట శ్రీనివాస్ సమర్థవంతంగా సేవలందిస్తారనే విశ్వాసంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సమాచార హక్కు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంలో తోట శ్రీనివాస్ సేవలు కీలకంగా నిలుస్తాయని అన్నారు. సంస్థ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన నిబద్ధతతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ కార్యదర్శిగా నియమితులైన తోట శ్రీనివాస్‌కు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కుటుంబ సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, జాతీయ సహాయ కార్యదర్శి అన్నవరం సందీప్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చింతల రాఘవేందర్, రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్, అరవింద్ స్వామి, రాష్ట్ర కార్యదర్శులు రావుల నవీన్ కుమార్, కేడెల ప్రసాద్, మడుపు వేణుగోపాల్ రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఏ. శ్రీకాంత్ రెడ్డి, శివకుమార్ గౌడ్, అశోక్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గుడ్డేటి ప్రవీణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అశోక్, నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు మంద సాయిబాబు తదితర జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. "సమాచారమే శక్తి -- పారదర్శకతే ప్రజాస్వామ్యానికి పునాది" అని పలువురు అన్నారు.



# జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి ఘన సన్మానం

- పదవీ విరమణ సందర్భంగా కె. రవీందర్‌కు కలెక్టర్ ఖుష్బూ గుప్తా శాలువా, జ్ఞాపిక అందజేత

మహబూబ్‌నగర్, జూలై 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ): జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె. రవీందర్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా రవీందర్ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమన్వయకర్తగా సమర్థవంతంగా పనిచేశారని ప్రశంసించారు. జిల్లా తరఫున ప్రభుత్వానికి పంపాల్సిన సమాచారాన్ని సకాలంలో అందించడంతో పాటు, జనగణన (సెన్సస్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. దాదాపు 37 సంవత్సరాల ప్రభుత్వ సేవ అనంతరం పదవీ విరమణ పొందుతున్న రవీందర్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్వో నిర్మల, భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ రాం రెడ్డి, జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, కలెక్టరేట్ ఏఓ సువర్ణ రాజ్తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి హోదా పొందిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డికి డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ బెన్‌హర్ అభినందనలు

మహబూబ్‌నగర్, జూలై 27 (ప్రజా జ్యోతి బ్యూరో): డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సి.జె. బెన్‌హర్ మంత్రి హోదా పొందిన గౌరవ ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి హోదాలో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ, మహబూబ్‌నగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేలా విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూ వివాదాలకు కోర్టే శాశ్వత పరిష్కారం

- ప్రజావాణిలో 25 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ సునితా రెడ్డి

వనపర్తి, జూలై 27 (ప్రజాజ్యోతి): భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోర్టు ద్వారానే సాధ్యమని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని బెదిరింపులు, దౌర్జన్యాలు, మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సునితా రెడ్డి హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి నేరుగా 25 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ వివాదాలు సివిల్ స్వభావం కలిగినవని, అలాంటి అంశాల్లో చట్టాన్ని గౌరవించి కోర్టును ఆశ్రయించాల్సిన అవసరం ఉందన్నారు. భూ




వివాదాల పేరుతో బెదిరింపులు, ఆక్రమణలు, మోసాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి, వేగవంతమైన స్పందనతో పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రత, న్యాయం తమ ప్రధాన బాధ్యత అని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును నిబంధనల మేరకు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజావాణిలో 18 భూ వివాదాలు, 1 భార్యాభర్తల సమస్యలు, 6 పరస్పర గొడవలు మొత్తం 25 ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ వారంలో మొత్తం 52 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా ప్రజావాణితో పాటు సీఎం



ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలని,ఎలాంటి ఫిర్యాదూ పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం

- అర్హులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, జూలై 27 (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కేనని, అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేయించుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సోమవారం విస్తృతంగా పరిశీలించిన ఆయన, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్‌ల వారీగా పర్యటించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు తుది జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. పట్టణంలో నమోదైన 63,246 ఓటర్లలో సుమారు 20 వేల మంది ఓట్లు గ్రామాలకు మారే అవకాశం ఉన్నందున, మిగిలిన వాస్తవ ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని కోరారు. పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేపట్టి వనపర్తిని ఆదర్శ పట్టణంగా నిలపాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రతి బూత్‌లో చురుకుగా పనిచేస్తున్న బీఎల్ఓలు, బీఎల్ఏలు, బీఆర్ఎస్ కార్యకర్తలను అభినందించి సన్మానించారు. అనంతరం కౌన్సిలర్ భారతి–ప్రేమ్‌నాథ్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నూతన కౌన్సిలర్లకు మున్సిపల్ చట్టాలపై శిక్షణ ఇవ్వాలి

- నిధుల వినియోగంపై అవగాహన కల్పించి వనపర్తి అభివృద్ధికి సహకరించండి
- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ కౌన్సిలర్ డా. సతీష్ యాదవ్

వనపర్తి, జూలై 27 (ప్రజాజ్యోతి): నూతన మున్సిపల్ కౌన్సిలర్లకు మున్సిపల్ చట్టాలు, నిధుల వినియోగం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించాలని మాజీ కౌన్సిలర్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌ను కోరారు. సోమవారం మున్సిపల్ సమావేశానికి ముందు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటి వరకు కౌన్సిలర్లకు మున్సిపల్ చట్టాలు, విధులు, అధికారాలపై ఎలాంటి శిక్షణ ఇవ్వలేదని, ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలంటే జనరల్ ఫండ్, ఎస్‌డీఎఫ్ నిధులు, కేంద్ర ప్రభుత్వ 15వ, 16వ ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమిషన్) నిధులపై సమగ్ర అవగాహన కల్పించాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తీసుకువచ్చి వనపర్తి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అత్యవసర అవసరాల కోసం వినియోగించాల్సిన జనరల్ ఫండ్‌ను సివిల్ పనులకు మళ్లించకూడదని పేర్కొన్నారు. గతంలో పన్నుల వసూళ్లు సక్రమంగా లేకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు కోల్పోయామని, ఇకపై పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి 16వ ఆర్థిక సంఘం నిధులు పొందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్‌తో పాటు కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత.. పెండింగ్‌కు తావులేదు

- సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి
- అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

వనపర్తి ప్రతినిధి, జూలై 27 (ప్రజాజ్యోతి): జిల్లా ప్రజావాణితో పాటు సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఎప్పటికప్పుడు పరిష్కరించి, తీసుకున్న చర్యల వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎన్. ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను సంబంధిత శాఖకు వెంటనే పంపించాలని, పరిష్కారం సాధ్యం కాని అంశాలపై నిబంధనల ప్రకారం కారణాలను ఫిర్యాదుదారునికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోమవారం జిల్లా ప్రజావాణిలో మొత్తం 45 దరఖాస్తులు, ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 2 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్ శ్రావ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వనపర్తి ప్రతినిధి, జూలై 27 (ప్రజాజ్యోతి): జిల్లా ప్రజావాణితో పాటు సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఎప్పటిక

వెంటనే పంపించాలని, పరిష్కారం సాధ్యం కాని అంశాలపై నిబంధనల ప్రకారం కారణాలను ఫిర్యాదుదారునికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖా



పుడు పరిష్కరించి, తీసుకున్న చర్యల వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎన్. ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను సంబంధిత శాఖకు

స్తులను ప్రత్యేకంగా పరిశీలించి వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోమవారం జిల్లా ప్రజావాణిలో మొత్తం 45 దరఖాస్తులు, ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 2 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్ శ్రావ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా

జంతర్ మంతర్ వద్ద 'ఛలో పార్లమెంట్' కార్యక్రమం.. కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాల సమర్పణ

మహబూబ్ నగర్ జూలై 27 (ప్రజా జ్యోతి బ్యూరో): జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపుతో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ చేస్తున్న పోరాటాన్ని ఆయన అభినందించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల పరిరక్షణ కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతిపత్రాలు సమర్పించారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, అలాగే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీంకోర్టు తీర్పు పునఃసమీక్ష వంటి ప్రధాన డిమాండ్లను అందులో ప్రస్తావించారు.




ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభరావుతో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలి:ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల జూలై 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ప్రజల నుంచి అందిన 26 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన బాధితులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో వెంటనే సంప్రదించి చట్టపరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ,ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు ప్రధాన బలమని పేర్కొన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు,అలాగే మంగళవారం నుంచి శనివారం వరకు అన్ని పని దినాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయవచ్చన్నారు.ఎక్కడైనా న్యాయం జరగలేదని భావిస్తే జిల్లా స్థాయిలో తమను సంప్రదించాలని సూచించారు.భూ వివాదాలు,ఆస్తి సమస్యలు,కుటుంబ కలహాలు వంటి అంశాల్లో చట్టబద్ధమైన పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తామని,ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారాన్ని నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.సోమవారం అందిన ఫిర్యాదుల వివరాలలో భర్త వేధింపులు 2,గొడవలు 5,భూ వివాదాలు 16,కుటుంబ వివాదాలు 1,ఇతర సమస్యలు 2,మొత్తం ఫిర్యాదులు 26 వచ్చినట్లు తెలిపారు.

# భీమా స్టేజ్ 1,స్టేజ్ 2 నుండి సంగంబండ రిజర్వాయర్ కు నీటి విడుదల

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 27 (ప్రజా జ్యోతి): కృష్ణా నదిలో వస్తున్న కొద్దిపాటి వరద నీటిని ఒడిసిపట్టి భూత్పూర్, సంగం బండ రిజర్వాయర్లకు నీరు నింపాలన ఉద్దేశంతో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు సంగంబండ రిజర్వాయర్‌కు నీటి విడుదల చేయడం పట్ల రైతుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎగువ కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలలో నీటి నిల్వలు గరిష్ట స్థాయికి చేరడంతో గేట్లు ఎత్తి దిగువకు 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణా నదిలో వరద ప్రవాహం తెలంగాణలోకి





చేరింది. మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇరిగేషన్ డీఈ వెంకటరమణ, మంత్రి సోదరుడు వాకిటి శేషగిరి, కాంగ్రెస్ నాయకులు, రైతుల సమక్షంలో చిన్నగోప్లాపూర్ భీమా స్టేజ్–1 పంప్‌హౌస్‌లో ఒక పంపును ప్రారంభించి సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రధాన కాలువకు 650 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. భీమా స్టేజ్–1 నుంచి విడుదలైన నీరు సోమవారం స్టేజ్–2కు చేరుకోవడంతో మరో పంపును ప్రారంభించి సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అదనంగా 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. రిజర్వాయర్‌లోకి వరద నీరు చేరుతుండటంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంప్‌హౌస్ సిబ్బంది చెన్నయ్య గౌడ్,మామిళ్ల కృష్ణ, టెక్నీషియన్లు అమీద్,శ్రీనివాస్‌రావు, ముస్కాన్, బాలు తదితరులు పాల్గొన్నారు.\

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్ల పట్టివేత

నారాయణపేట జిల్లా ప్రతినిధి, జులై 27 (ప్రజా జ్యోతి): మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణాపై నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మూడు టిప్పర్లను పోలీసులు పట్టుకున్నట్లు మరికల్ ఎస్సై విక్రమ్ తెలిపారు. మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు నుండి మరికల్ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను మరికల్ శివారులో పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా టిప్పర్లలో ఇసుక తరలిస్తున్న వీరిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినా లేదా అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.



## బమ్మెర పోతన స్మృతి వనం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 27 (ప్రజాజ్యోతి) :** బమ్మెర పోతన స్మృతి వనం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బమ్మెర పోతన స్మృతి వనం సమగ్ర అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బమ్మెర అభివృద్ధి పనులకు సంబంధించిన సవరించిన అంచనాలను త్వరితగతిన ఖరారు చేసి, టెండర్ ప్రక్రియను ఆలస్యం లేకుండా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. చీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి శాఖ టెండర్ ప్రక్రియను అత్యవసరంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. పర్యాటక శాఖతో సమన్వయం చేసుకొని నిధుల సమీకరణకు చర్యలు తీసుకోవాలని, పనులను దశలవారీగా పూర్తి చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, పరిపాలనా అనుమతులను త్వరితగతిన పూర్తి చేసి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బమ్మెర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారావు, ఇరిగేషన్ శాఖ, పర్యాటక శాఖ, ఆర్‌డబి శాఖ, సంబంధిత శాఖల అధికారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం




**మంగపేట, జూలై 27 (ప్రజాజ్యోతి) :** నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో వరంగల్, ఏటూరునాగారం డీసీసీ బ్యాంక్ శాఖల ఆధ్వర్యంలో ఆర్థిక డిజిటల్ అక్షరాస్యతపై సోమవారం మండలంలోని రాజుపేట గ్రామంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కె.నరేందర్ ప్రజలకు బ్యాంక్ ఖాతా మరియు పొదుపు యొక్క ప్రాముఖ్యత, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన), కెవైసీ, రీ–కేవైసీ, బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో మంగపేట సొసైటీ కార్యదర్శి అల్లి గౌరమ్మ, స్టాఫ్ అసిస్టెంట్ పూజరి రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కరకట్ట నిర్మాణంకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలి



**మంగపేట, జూలై 27 (ప్రజాజ్యోతి) :** మంగపేట మండలంలోని గంపోనిగూడెం దొంగల ఒర్రే నుండి మంగపేట పుష్కర ఘాట్ వరకు ప్రతీ ఏటా గోదావరి ఒడ్డు కోతకు గురి అవడం వలన రైతుల విలువైన పంట భూములు గోదావరిలో కలిసిపోతుండటంతో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని కరకట్ట మంజూరీ చేయించడంతో జరుగుతున్నకరకట్ట పనులు సుమారు 1.0 కిలోమీటర్ పూర్తి కాగా మిగిలిన కరకట్ట నిర్మాణంకు భూమి సేకరణ కోసం ఇరిగేషన్ అధికారులు సర్వే చేస్తుండటంతో కరకట్టలో భూమి కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించాలని సోమవారం బాదిత రైతులు సర్వేను అడ్డుకుని నిరసన తెలియజేశారు.గతంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు నష్ట పరిహారం అందలేదని రైతులు వాపోయారు. మాకు నష్టపరిహారం చెల్లించకపోగా కరకట్ట పనులు మాత్రం మొదలయ్యాయని అన్నారు. కరకట్ట పనులు మొదలైనప్పటి నుండి మూడు సార్లు సర్వే చేసారని మొదటగా గోదావరి తీరం నుండి 30 మీటర్లు మార్క్ చేసారని, ఇప్పుడొచ్చి మరో 25 మీటర్లు పెంచి సర్వే చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఏ అధికారి మాతో మాట్లాడలేదని నష్ట పరిహారం అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.అధికారులు సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని, సుమారు 90 మంది రైతులు 26 ఎకరాల భూమి నష్ట పోతున్నామన్నారు. ఇప్పటి వరకు ఎకరాకు ఎంత నష్ట పరిహారం చెల్లిస్తారో అధికారులు తేల్చి చెప్పడం లేదని రైతులు ఆరోపించారు.సంబందిత అధికారులు కరకట్ట నిర్మాణంకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని కోరారు.



## ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన సర్పంచ్ - బద్దం సుగుణమ్మ





**రాయపర్తి జూలై 27 ప్రజా జ్యోతి :** మండలంలోని జగన్నాథపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బద్దం సుగుణమ్మ సోమవారం గ్రామము లోని ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయుల అందిస్తున్న బోధన సరళిని పరిశీలించారు. హాజరు పట్టికలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం గురించి తెలుసుకున్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపొందించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు తమ పిల్లలను కొత్త పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పోషక ఆహారం అందించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వం వహిస్తున్నదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోడ గణేష్, సాయికుమార్, వీరేందర్ రెడ్డి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు సంగీత, మధ్యాహ్న భోజన నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ నేతకు గుర్తింపు దక్కేనా..?

– ప్రజాసేవలోనే సంతృప్తి..కాంగ్రెసె శ్వాసగా మెట్టుపల్లి రమేష్ ప్రస్థానం..!

– ఓటములు ఎదురైనా వీడని ప్రజాసేవా సంకల్పం – కష్టకాలంలోనూ కాంగ్రెస్‌కు కొండంత అండగా నిలిచిన నేత

– రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం కావ్య విజయాల్లో కీలక పాత్ర – తగిన గుర్తింపు ఇవ్వాలని విన్నవిస్తున్న కార్యకర్తలు, అభిమానులు







**సంగెం, జూలై 27 (ప్రజాజ్యోతి) :** గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలపై పోరాడే నాయకులు కొందరే ఉంటారు. ఆ వరుసలో ముందస్తుగా నిలిచే నాయకుడు మెట్టుపల్లి రమేష్. సంగెం గ్రామానికి చెందిన ఈ యువ నాయకుడు రాజకీయాన్ని ఒక పదవిగా కాకుండా, ప్రజాసేవకు మార్గంగా ఎంచుకుని ముందుకు సాగుతున్నారు.

**ఆర్థికంగా నష్టపోయినా...తగ్గని ప్రజాదరణ :** సంగెం గ్రామ సర్పంచ్‌గా, ఎంపిటిసిగా మూడు సార్లు పోటీ చేసిన రమేష్, అత్యంత స్వల్ప ఓట్ల తేడాతో విజయాన్ని చేజార్చుకున్నారు. వరుస ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల ఆర్థికంగా ఎంతో నష్టపోయినప్పటికీ, ఆ ఓటములు ఆయన మనోధైర్యాన్ని దెబ్బతీయలేకపోయాయి. ప్రజాసేవే పరమావధిగా భావించి, ఆర్థిక నష్టాలను తట్టుకుంటూ నేటికీ గ్రామంలో ప్రతి ఇంట్లో ఒకరిగా నిలబడుతున్నారు.

**పార్టీకి కష్టకాలంలో కొండంత అండ :** కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలో గ్రామీణ స్థాయిలో జెండా మోసిన నిజమైన సైనికుడు రమేష్. పార్టీ శ్రేణులకు ధైర్యం చెప్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికిని బలోపేతం చేయడంలో ఆయన పోషించిన పాత్ర అపారమైనది.

**నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల్లో 'కీలక' సైనికుడు :** ఇటీవల జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో మెట్టుపల్లి రమేష్ తన సమర్థతను మరోసారినిరూపించుకున్నారు: పరకాల అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం రాత్రింబవళ్లు శ్రమించి, క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి ఆయన విజయంలో ముఖ్య భూమిక పోషించారు. వరంగల్ ఎంపీ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపును భుజాన వేసుకొని, ప్రతి ఇంటికీ కాంగ్రెస్ మేనిఫెస్టోను తీసుకెళ్లడంలో కీలక పాత్ర వహించారు.

**అధిష్టానానికి కార్యకర్తల విజ్ఞప్తి :** "కష్టకాలంలో పార్టీని నమ్ముకుని, స్వార్థం లేకుండా పనిచేసిన నిజాయితీ గల నాయకుడు మెట్టుపల్లి రమేష్. ఆర్థికంగా నష్టపోయినా కాంగ్రెస్ జెండాను దించలేదు. రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం కావ్య గెలుపులో చెమటోడ్చిన రమేష్‌కు పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు ఇచ్చి, సముచిత స్థానంతో న్యాయం చేయాలి."

--- సంగెం మండల కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు.

## ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

– ఔట్ సోర్స్ ఉద్యోగులకు ప్రతీ నెల ఒకటవ తేదినే జీతం రావాలి

– జిల్లా లో మెరుగైన ఔట్ సోర్స్ వ్యవస్థ నిర్వహణ – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 27 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్‌షాలోం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు శాఖల వారీగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ ప్రజావాణిలో మొత్తం 410 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఔట్ సోర్స్ ఉద్యోగులు తమ సేవలను సమర్థవంతంగా అందించాలంటే వారికి జీతాలు సకాలంలో అందడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. వేతనాల చెల్లింపులో ఎలాంటి జాప్యం చోటు చేసుకోకుండా ప్రతి శాఖ ముందస్తుగా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా లేని విధంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిర్వహణ వ్యవస్థ జిల్లాలో ఉందని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగుల వివరాల నిర్వహణ, హాజరు నమోదు, బిల్లుల సిద్ధీకరణ, వేతనాల చెల్లింపులో పారదర్శకత, సమన్వయం వంటి అంశాల్లో ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలిచే విధంగా ఈ వ్యవస్థ కొనసాగుతోందన్నారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతన బిల్లులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఆదేశించారు. ఆర్థిక, పరిపాలనా పరమైన ఆలస్యాల కారణంగా ఉద్యోగులు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా అన్ని శాఖలు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆ సంకల్పానికి అనుగుణంగా అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా

### ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన





**వర్ధన్నపేట, జూలై 27, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట రైతు వేదికలో సోమవారం విత్తన మేళా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మండల తహసీల్దార్ విద్యాసాగర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విత్తన మేళాలో మండలానికి చెందిన వివిధ ఎరువులు, విత్తనాల డీలర్లు తమ సంస్థల ద్వారా అందుబాటులో ఉన్న పలు రకాల విత్తనాలను ప్రదర్శించారు. ముఖ్యంగా పెసర, కంది, మినుములు, బొబ్బర్లు వంటి పప్పుధాన్యాలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతులకు పరిచయం చేసి వాటి సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం సూచించిన మేరకు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునే కంది, పెసర, అలసంద, మినుములు వంటి పప్పుధాన్యాలతో పాటు జొన్న, కొర్రలు, అండ్రు కొర్రలు, రాగులు, సజ్జలు వంటి చిరుధాన్యాలు, అలాగే ఉలవలు, కుసుమ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు గుజ్జ సోమేశ్వర రావు, భూక్యా సంతోష్, తోటకూరి శ్రీనివాస్, గుంటి కుమారస్వామి, ప్రజాప్రతినిధులు మరియు మండలంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కుంటలో అక్రమ బోరు తవ్వకం

చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు



**వర్ధన్నపేట, జూలై 27,ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామానికి చెందిన రైతు పసునూరి మదన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వీరారెడ్డి కుంటలో అక్రమంగా బోరు బావి తవ్వి నీటిని వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తనకు ఇల్లంద రెవెన్యూ శివారులో 7 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కుంట నీటిపైనే ఆధారపడి సాగు చేస్తున్నానని ఆయన తెలిపారు. అయితే తన అన్న పసునూరి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల క్రితం ప్రభుత్వ కుంటలో అక్రమంగా బోరు తవ్వి నీటిని వినియోగించడం వల్ల కుంటలో నీటి మట్టం తగ్గిపోయి తమ పొలాలకు నీరు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తవ్విన బోరును వెంటనే సీజ్ చేసి, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రైతు విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై అవగాహన శిబిరం



**మంగపేట, జూలై 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ ఆగిరి వెంకటేష్ గుప్తా సూచనల మేరకు మంగపేట మండలం కమలాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం వైస్ చైర్మన్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు గుప్తా ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ)పై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ అవగాహన శిబిరంలో ఓటరు హక్కు యొక్క ప్రాముఖ్యత, ఎస్ఐఆర్ ప్రక్రియ, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం, ఓటరు జాబితాలో పేరు నమోదు, సవరణలు, మార్పులు వంటి అంశాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకొని, ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

## పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వేడుకలు ఘనంగా జరపాలి

కలెక్టర్లకు టీజీ వైయస్ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 27, (ప్రజా జ్యోతి):** బహుజన విప్లవ వీరుడు, స్వరాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను ఆగస్టు 18న గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జాక్ చైర్మన్ గట్టు నరేష్ గౌడ్ కోరారు. ఈ మేరకు వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గట్టు నరేష్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ మహారాజ్ బహుజనుల ఆత్మగౌరవానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆయన చరిత్ర, త్యాగాలను నేటి తరాలకు తెలియజేసేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించాలని కోరారు. ఆగస్టు 18న గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా స్థాయిల్లో వేడుకలు నిర్వహించి ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాలు, బహుజన సంఘాల ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు ముందస్తు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.జిల్లా స్థాయి ప్రధాన కార్యక్రమాన్ని బహిరంగ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించి అధికారులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాలు, బహుజన సంఘాల నాయకులను అధికారికంగా ఆహ్వానించాలని తెలిపారు. పాపన్న గౌడ్ చరిత్ర, పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బండారి జనార్దన్ గౌడ్, చిర్ర సుమన్ గౌడ్, నాగపూరి వెంకటేష్ గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కంది, పెసర, మినుములు సాగుకు ప్రాధాన్యమివ్వాలి - నడికూడ ఏఓ జైసింగ్

**నడికూడ జూలై 27, (ప్రజా జ్యోతి) :** రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ సూచించారు. సోమవారం నడికూడ రైతు వేదికలో నిర్వహించిన విత్తనమేళా, జలసిరి అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కంది, పెసర, మినుములు, జొన్న, సజ్జ, రాగులు, నువ్వులు వంటి పంటలు తక్కువ నీటితో సాగుకు అనుకూలమన్నారు. విత్తన శుద్ధి, సరైన విత్తే దూరం, సమతుల్య ఎరువుల వినియోగం, కలుపు నివారణ వంటి శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన కంది, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, విత్తనమేళా మరో రెండు రోజులు కొనసాగుతుందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఫార్మ్ పాండ్స్‌తో నీటి సంరక్షణ :** జలసిరి కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కుంటల (ఫార్మ్ పాండ్స్) ప్రాధాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షపు నీటిని కుంటల్లో నిల్వ చేసుకోవడం ద్వారా పంటలకు అవసరమైన సమయంలో వినియోగించుకోవచ్చని, భూగర్భ జలాల పెంపుతో పాటు సాగునీటి లభ్యత మెరుగుపడుతుందని జైసింగ్ వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, గోపినాథ్, భాస్కర్, రామకృష్ణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థినికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ జులై 27 ప్రజా జ్యోతి:
చిట్యాల పట్టణానికి చెందిన మిర్యాల దీపిక బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కాలేజీ ఫీజు చెల్లించేందుకు ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక పట్టణ నాయకులు ప్రభుత్వ విప్, నకిరేకల్



ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం స్పందించి, విద్యార్థిని తండ్రి మిర్యాల నరేష్ కుమార్‌కు రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీపిక ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా తన చదువును కొనసాగించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నకిరేకల్ మున్సిపాలిటీ 17వ వార్డులో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

నకిరేకల్: జూలై 27 ప్రజా జ్యోతి:
నకిరేకల్ మున్సిపాలిటీ 17వ వార్డులో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. చీరలు అందుకున్న మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వేముల వీరేశానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ వార్డు ప్రతినిధులు, అధికారులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో ఘనంగా కాళికామాత బోనాల పండుగ నిర్వహణకు నిర్ణయం

నకిరేకల్. జులై 27 .ప్రజా జ్యోతి :
నకిరేకల్ సంతోష్‌నగర్ కాళికామాత దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో గర్రె మురళీమోహన్ అధ్యక్షతన అమ్మవారి బోనాల



పండుగను ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండుగకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పండుగ ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణపై కమిటీ సభ్యులు చర్చించారు. కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

## కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులు

భూదాన్ పోచంపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి):
మండలం దేశ్‌ముఖిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో 27వ కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కల్నల్ రాజా దత్తా, ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ జి. కృష్ణవేణి, ఎన్‌సీసీ అధికారి డా. పి. రూప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎన్. పవని, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# అన్నదాతకు తప్పని తిప్పలు!?



ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు డీఏపీ ఎరువుల కోసం ఎరువుల దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని కొన్ని ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపుల్లో డీఏపీ నిల్వలు ఉన్నప్పటికీ రైతులకు నేరుగా ఇవ్వకుండా, నానో యూరియా, సూక్ష్మ పోషకాలు, గ్రాన్యూల్స్ (పిల్ల గులుకలు) వంటి ఇతర ఉత్పత్తులను కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని షాపు యజమానులు షరతులు విధిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

## డీఏపీ కోసం రైతులు నానా తంటాలు

- చుక్కలు చూపిస్తున్న ఎరువుల దుకాణాలు..!
- ఇతర ఉత్పత్తులు బలవంతపు లింకులు..
- కొనాల్సిందేనంటూ రైతులపై అనవసర భారం
- యూరియా, డీఏపీ అధిక ధరలకు అమ్మకం
- ఇష్టారీతిన వ్యవహరిస్తున్న దుకాణాదారులు
- కరువైన వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ

తుంగతుర్తి, జులై 27,(ప్రజా జ్యోతి):
ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు డీఏపీ ఎరువుల కోసం ఎరువుల దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని కొన్ని ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపుల్లో డీఏపీ నిల్వలు ఉన్నప్పటికీ రైతులకు నేరుగా ఇవ్వకుండా, నానో యూరియా, సూక్ష్మ పోషకాలు, గ్రాన్యూల్స్ (పిల్ల గులుకలు) వంటి ఇతర ఉత్పత్తులను కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని షాపు యజమానులు షరతులు విధిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. డీఏపీ కావాలంటే ఇతర ఉత్పత్తులను కూడా కొనుగోలు చేయాల్సిందేనని లింకు పెట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవసరం లేని ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సి రావడంతో అదనపు ఆర్థిక భారం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. డీఏపీ నిల్వలు ఉన్నా రైతులకు నిరాకరించడం, ఇతర వస్తువులతో ముడిపెట్టి విక్రయించడం వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా యూరియా.. డీఏపి బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తూ అమాయక రైతులను నిండా ముంచుతున్నారనీ రైతులు ఆరోపిస్తున్నారు. ఇట్టి సమస్యపై పలుమార్లు మండల వ్యవసాయ శాఖ అధికారులకు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బలవంతపు లింకు విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని, వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

### డీఏపీ కావాలి అంటే నానో యూరియా తీసుకో..

మండల కేంద్రంలోని ఓ ఎరువుల దుకాణానికి వెళ్లి డిఏపి కావాలి అని నేను అడిగితే నానో యూరియా కానీ పిల్ల గుళికలు కానీ తీసుకుంటేనే డీఏపీ ఇస్తానని సదరు షాపు యజమాని కరాకండిగా చెప్పడంతో నాకు ఏం చేయాలో దిక్కు తోచనీ ఉన్నాననీ గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వల్లపు కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి షాపు యజమానులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు.

## మల్లారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

కట్టంగూరు. జులై 27. ప్రజా జ్యోతి:
నకిరేకల్ నియోజకవర్గం: కట్టంగూర్ మండలం మల్లారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని



ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం గ్రామ మహిళల అభ్యున్నతికి దోహదపడే నూతన మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు ప్రజలకు మెరుగైన సేవలు అందించే కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళా



సమాఖ్య భవనం నిర్మాణంతో మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పోస్ట్‌కార్డుల ఉద్యమం

శాలిగౌరారం, జులై 27. ప్రజా జ్యోతి:
శాలిగౌరారం, జూలై 27: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు , అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ , సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్ట్‌కార్డుల ద్వారా విజ్ఞప్తి చేసే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శాలిగౌరారం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. శాలిగౌరారం కేజీబీవీలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు పోస్ట్‌కార్డులు రాసి తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు రాగి రాకేష్‌కుమార్ మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో నిరంతరాయంగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం, తగిన వేతనాలు అందకపోవడం, శ్రమకు తగిన గుర్తింపు లభించకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంలో కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.
వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఉద్యోగ భద్రత, సముచిత వేతనాలు, సేవలకు తగిన గుర్తింపు కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, మినిమమ్ టైం స్కేల్ అమలు చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవు సౌకర్యాలు కల్పించాలని, వార్షిక ఇన్‌క్రిమెంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందించాలని, కేర్‌టేకర్లను నియమించి రాత్రి విధుల నుంచి మినహాయింపు కల్పించాలని, 29 రోజుల సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని, ఉద్యోగుల స్థాయిని బట్టి క్యాడర్ డిసైడ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కదేరు రవికుమార్, కోశాధికారి చినేని కిషోర్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ నోముల భగత్, మాజీ ప్రధాన కార్యదర్శి అల్లం శంకర్, కేజీబీవీ ఉపాధ్యాయినులు జి. నాగరాణి, భాగ్యలక్ష్మి , సంధ్య, నాజియా బేగం, శోభతో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చీకటి.. అతివేగం.. మాధవరెడ్డి చౌరస్తాలో ప్రమాదాల ముప్పు

### ఎంసీఏ యూత్ కమిషనర్కు వినతి

భూదాన్ పోచంపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి):
మున్సిపాలిటీలోని మాధవరెడ్డి చౌరస్తాలో వీధి దీపాలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎంసీఏ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డికి



వినతిపత్రం అందజేశారు. రాత్రివేళల్లో స్ట్రీట్ లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వైన్స్ షాపు కారణంగా వాహనాల రద్దీ పెరిగి మద్యం మత్తులో అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రత కోసం కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని లైట్లను మరమ్మతు చేయాలని, పాఠశాలలు, మలుపులు, చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీఏ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పం హరీశ్, ప్రధాన కార్యదర్శి వంగూరి సురేష్, కోశాధికారి ఇంజమూరి సాయినాథ్, సభ్యులు భాను చారి, అరుణ్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్ట్రక్టర్ ఆయాలకు నియామక పత్రాలు అందజేత

పాలకవీడు,జులై 27(ప్రజా జ్యోతి ):
సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలానికి 2026– 27 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని మూడు పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులకు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా ఎంపీపీ ఎస్ పాలకీడు, ఎంపీపీఎస్ జాన్పహాడ్, ఎంపీపీఎస్ శూన్య పహాడ్ పాఠశాలకు ఒక్కొక్క ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులను మంజూరు చేయడం జరిగింది. జాన్ పహాడ్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఎంపిక



కాబడిన ఇన్స్ట్రక్టర్ చ ల వాది అ రుణ , ఆ యా కోడబోయిన భవాని లకు గ్రామ సర్పంచ్ కేలావత్ కవిత, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్, మహిళా కాంగ్రెస్ జ్యోతి, ఎస్ కే బాల సైదా, శ్రీకాంత్, శేషు, ఉపాధ్యాయులు, గ్రామ పార్టీ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గీతంలో నృత్యానికి నవ చైతన్యం

● నందిని రమణి చేతుల మీదుగా అత్యాధునిక నృత్య స్టూడియో ప్రారంభం






**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాలకు ఆధునిక విద్యా వేదికను జోడిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరో ముందడుగు వేసింది. ప్రముఖ భరతనాట్య కళాకారిణి, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళైమామణి నందిని రమణి సోమవారం గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్‌ఎస్)లో లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక నృత్య స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళా విద్యాభివృద్ధికి గీతం తీసుకుంటున్న చర్యలను ఆమె అభినందించారు. అనంతరం కొత్తగా చేరిన విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమంలో "నృత్యం--సంస్కృతి--సమాజం" అంశంపై ఆమె స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో, వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక విలువల పెంపొందింపులో ప్రదర్శన కళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నృత్యం కేవలం వినోదం మాత్రమే కాకుండా, భారతీయ సంప్రదాయాల జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. ప్రఖ్యాత నృత్య విదుషి టి. బాలసరస్వతితో తనకున్న అనుబంధాన్ని విద్యార్థులతో పంచుకున్న నందిని రమణి, ఆమె వద్ద నేర్చుకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. శాస్త్రీయ నృత్య సంప్రదాయాల గొప్పతనాన్ని, వాటి వెనుక ఉన్న సాంస్కృతిక విలువలను విద్యార్థులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ రచించిన బెహాగ్ రాగంలోని జావళిని నందిని రమణి హృద్యంగా ప్రదర్శించారు. ఈ జావళిని ఆమె టి. బాలసరస్వతి వద్ద నేరుగా అభ్యసించినట్లు తెలిపారు. ఆమె నృత్య ప్రదర్శన విద్యార్థులు, అధ్యాపకులను విశేషంగా ఆకట్టుకుని ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా లలిత, ప్రదర్శన కళల విభాగం అధ్యాపకులు నందిని రమణికి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె పర్యటన విద్యార్థుల్లో భారతీయ శాస్త్రీయ నృత్య వారసత్వంపై మరింత అవగాహన, ఆసక్తిని పెంపొందించిందని పేర్కొన్నారు.



# ఎస్ఐఆర్‌లో గుర్తించిన వందల కేసులు

● వట్‌పల్లి మండలంలో 147 మృతుల పేర్లు

● 107 డబుల్ ఓట్లు.. – 544 మంది ఇతర ప్రాంతాలకు మారినట్లు గుర్తింపు



**అందోల్, జూలై 27 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో వట్‌పల్లి మండలంలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటివరకు నిర్వహించిన పరిశీలనలో 147 మంది మృతుల పేర్లు ఓటరు జాబితాలో ఉండగా, 107 డబుల్ ఓట్లు, 544 మంది ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ వేగంగా సాగుతోంది. మండలంలో మొత్తం 25,808 మంది ఓటర్లలో 21,536 మంది వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాగా, ఇంకా 2,881 మంది ఓటర్ల వివరాలు నమోదు కావాల్సి ఉంది. అలాగే 66 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఓటరు జాబితాను పూర్తిగా పారదర్శకంగా, తప్పుల్లేకుండా రూపొందించేందుకు అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ మృతులు, డబుల్ ఓట్లు, ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను గుర్తిస్తున్నారు. మిగిలిన అర్హులైన ఓటర్లు కూడా త్వరగా తమ వివరాలను నమోదు చేసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యం

● జిన్నారంలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు



**జిన్నారం (ప్రజాజ్యోతి)** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటును తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో సోమవారం విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 36, 37, 38 బూత్‌లలో బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్ఏ) యనగండ్ల నరేందర్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) కలిసి ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను నింపించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో పేరు నమోదు కాని వారు, వివరాల్లో మార్పులు అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించుకుని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఓటు హక్కు కేవలం వ్యక్తిగత హక్కు మాత్రమే కాకుండా సమాజం పట్ల ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని పేర్కొన్నారు. బీఎల్ఓ అధికారులు ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన పత్రాలను పరిశీలించి దరఖాస్తులను స్వీకరించారు. బూత్ పరిధిలోని ఓటర్లు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను ధ్రువీకరించుకున్నారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు జాబితాలో పేరు ఉండేలా ప్రజలు సహకరించాలని, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఎల్ఓ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, ఓటర్లు పాల్గొన్నారు.

# కబ్జాదారుల చెరలో ప్రభుత్వ భూమి?

● సదాశివపేట కమ్మరి కుంటలో

414 సర్వే నంబరు భూమిపై అక్రమ నిర్మాణాల ఆరోపణలు




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని కమ్మరి కుంట పరిధిలో ఉన్న 414 సర్వే నంబరు ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతోందంటూ మాజీ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్ తహసీల్దార్‌కు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కోట్ల రూపాయల విలువైన ఈ భూమిలో సుమారు 500 గజాలను కొందరు అక్రమంగా ఆక్రమించి రాత్రికి రాత్రే షెడ్లు నిర్మించి అద్దెకు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తమ కుటుంబం గత 50 ఏళ్లుగా ఆ ప్రాంతంలో చిన్న గుడిసెలో నివసించేదని, మూడు సంవత్సరాల క్రితం స్థలాన్ని శుభ్రం చేసే సమయంలో రెవెన్యూ అధికారులు అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించడంతో అధికారుల ఆదేశాలను గౌరవించి స్థలాన్ని వదిలివేశానని తెలిపారు. అయితే ప్రస్తుతం అదే ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి అద్దెకు ఇస్తున్నారని, దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా విచారణ జరిపి నిర్మాణాలు తొలగించాలని ఆదేశాలు ఇచ్చినా అమలు కాలేదని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలను వ్యక్తిగత ఆదాయ వనరులుగా మార్చుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి కమ్మరి కుంటలోని ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి రక్షించాలని మాజీ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్ తహసీల్దార్‌ను కోరారు.

# గుంతల మయంగా మారిన గ్రామీణ రహదారి

● ప్రాణాలకు ముప్పుగా కన్సాన్‌పల్లి–కేరూర్–బిజిలీపూర్–మర్వెల్లి లింక్ రోడ్డు







**అందోల్, జూలై 27, (ప్రజాజ్యోతి):** జాతీయ రహదారి--161 నుంచి కన్సాన్‌పల్లి మీదుగా కేరూర్, బిజిలీపూర్, మర్వెల్లి గ్రామాలను అనుసంధానించే ప్రధాన లింక్ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఒకప్పుడు గ్రామాల మధ్య రాకపోకలకు కీలకంగా ఉన్న ఈ సింగిల్ రోడ్డు ప్రస్తుతం గుంతలమయంగా మారి ప్రయాణికులకు నరకయాతనను మిగులుస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డంతా నీటితో నిండిపోయి, గుంతలు కనిపించకుండా పోవడంతో ప్రమాదాల ముప్పు రోజురోజుకూ పెరుగుతోంది. రోడ్డు మధ్యభాగం పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలు ఏర్పడ్డాయి. వర్షపు నీరు నిల్వ ఉండడంతో గుంతల లోతు అంచనా వేయలేక ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారితీసే పరిస్థితి నెలకొంది. ఈ రహదారిపై కన్సాన్‌పల్లి, కేరూర్, బిజిలీపూర్, మర్వెల్లి గ్రామాల ప్రజలతో పాటు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల వాహనాలు ప్రతిరోజూ ప్రయాణిస్తుంటాయి. పంటలను మార్కెట్‌కు తరలించే రైతులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆస్పత్రులకు వెళ్లే రోగులు ఈ రహదారిపైనే ఆధారపడుతున్నారు. కానీ ప్రస్తుతం రోడ్డు పాడైన పరిస్థితి కారణంగా ప్రయాణ సమయం రెట్టింపు అవుతుండటమే కాకుండా వాహనాల మరమ్మతుల ఖర్చు కూడా పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

ఏళ్లుగా ఈ రహదారిపై శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు గుంతల్లో కంకర పోసినా వర్షాలకు కొట్టుకుపోయి మళ్లీ అదే పరిస్థితి నెలకొంటోందని అంటున్నారు. అభివృద్ధికి నోచుకోని ఈ రహదారి గత పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారిందని విమర్శిస్తున్నారు. రోడ్డంతా గుంతలతో నిండిపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని, వర్షం పడితే రహదారి ఎక్కడ ఉందో, గుంత ఎక్కడ ఉందో గుర్తించలేని పరిస్థితి నెలకొంటోందని ప్రయాణికులు చెబుతున్నారు.

**మంత్రి దామోదర చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి**

అందోల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ రహదారిపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ రహదారి--161 నుంచి కన్సాన్‌పల్లి మీదుగా కేరూర్, బిజిలీపూర్, మర్వెల్లి వరకు కొత్త బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభిస్తే వేలాది మంది ప్రజలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**స్థానికుల డిమాండ్**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే వెన్నెముక అని, ఈ కీలక లింక్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వం అత్యవసర ప్రాధాన్యతతో చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు, ప్రయాణికులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రహదారి పునర్నిర్మాణం జరిగితే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, వాణిజ్య రంగాలకు కూడా ఎంతో మేలు చేకూరనుంది.

# శివనామస్మరణతో మార్మోగుతున్న జోగినాథ గుట్ట

● భక్తుల కొంగుబంగారంగా జోడు లింగాల శ్రీ జోగినాథ స్వామి ● ప్రత్యేక ఆకర్షణగా గిరి ప్రదక్షిణ







**అందోల్, జూలై 27 (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గ కేంద్రం జోగిపేటలో 1640లో వెలసిన అతి పురాతన జోడు లింగాల శ్రీ జోగినాథ స్వామి ఆలయం ఆధ్యాత్మిక క్షేత్రంగా రోజురోజుకూ విశేష ఆదరణ పొందుతోంది. శివభక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయానికి ప్రతి సోమవారం వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రారంభమైన గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

**విశిష్ట అలంకరణలో జోగినాథుడు**

ప్రతి సోమవారం జోడు లింగాల శ్రీ జోగినాథ స్వామిని పుష్పాలు, రుద్రాక్షలు, బిల్వదళాలు, వివిధ రకాల పూజా సామగ్రితో శోభాయమానంగా అలంకరిస్తారు. అభిషేకాలు, రుద్రపారాయణం, అర్చనలు, మహామంగళహారతులతో ఆలయం శివనామస్మరణతో మార్మోగిపోతుంది. స్వామివారి దివ్య దర్శనం కోసం భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకుంటారు. జోగిపేట పట్టణ ప్రజలతో పాటు సమీప మండలాల పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రతి సోమవారం స్వామివారిని దర్శించుకోవడానికి వస్తుంటారు. విద్యార్థులు పరీక్షల్లో విజయం, ఉద్యోగాల కోసం, రైతులు పంటలు బాగా పండాలని, కుటుంబాలు ఆయురారోగ్యాలు, సుఖశాంతుల కోసం ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

**ప్రత్యేక ఆకర్షణగా గిరి ప్రదక్షిణ**

ఇటీవల జోగినాథ గుట్టపై ప్రారంభించిన గిరి ప్రదక్షిణ భక్తుల విశేష ఆదరణ పొందుతోంది. భక్తులు "ఓం నమః శివాయ" నామస్మరణతో గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకుంటున్నారు. గిరి ప్రదక్షిణతో ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుందని, కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. ప్రతి సోమవారం గిరి ప్రదక్షిణలో పాల్గొనే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

**శ్రావణమాసంలో మరింత వైభవం**

వచ్చేది శ్రావణ మాసం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, శివనామ సంకీర్తనలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి, ఉగాది, కార్తీకమాసం వంటి పర్వదినాల్లో వేలాది మంది భక్తులు తరలివచ్చే ఈ క్షేత్రం, శ్రావణ సోమవారాల్లో కూడా భక్తులతో కిటకిటలాడుతోంది.

**ఆధ్యాత్మిక కేంద్రంగా జోగినాథ క్షేత్రం**

జోగిపేటకు ఆధ్యాత్మిక గుర్తింపుగా నిలిచిన జోడు లింగాల శ్రీ జోగినాథ స్వామి ఆలయం భక్తుల విశ్వాసాన్ని చూరగొంటోంది. కోరికలు తీర్చే దైవంగా పేరుగాంచిన ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుంటే ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, మనశ్శాంతి కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. గిరి ప్రదక్షిణ ప్రారంభం కావడంతో ఈ క్షేత్రానికి మరింత ఆధ్యాత్మిక వైభవం చేకూరిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో

# జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలి

● ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట రిమార్కులతో సకాలంలో పరిష్కరించాలి

● ప్రజావాణిలో 99 వినతులు స్వీకరణ: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్







**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 27:--**ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదు, వినతిని అత్యంత బాధ్యతతో పరిశీలించి, నిర్దిష్ట రిమార్కులతో సకాలంలో, సమగ్రంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండులతో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా జిల్లాకు వచ్చిన ఫిర్యాదులతో పాటు జిల్లా ప్రజావాణిలో అందిన వినతులను కూడా సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును వాస్తవ పరిస్థితుల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి, స్పష్టమైన నివేదికలు, నిర్దిష్ట రిమార్కులతో పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 99 వినతులు అందాయి. వాటిలో సంగారెడ్డి డివిజన్‌కు 14, నారాయణఖేడ్ డివిజన్‌కు 5, జహీరాబాద్ డివిజన్‌కు 39, కలెక్టరేట్‌కు 41 వినతులు అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. అందిన వినతులు ప్రధానంగా రెవెన్యూ, ఉద్యానవన, వ్యవసాయం, పెన్షన్లు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమం, బీసీ సంక్షేమం, పంచాయతీరాజ్, నీటిపారుదల, పోలీసు, రిజిస్ట్రేషన్, కార్మిక, విద్య, ఆర్టీసీ, పౌరసరఫరాలు, మహిళా మరియు శిశు సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, పురపాలక సంస్థలకు సంబంధించినవి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంగారెడ్డి ఆర్డీఓ, కలెక్టరేట్ రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీ నిధులను
## దుర్వినియోగం చేసిన సర్పంచ్ పై ఫిర్యాదు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జూలై 27 :** గ్రామపంచాయతీ నిధులను ఇష్ట రాజ్యాంగ విత్ డ్రా లు చేసిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని గ్రామ వార్డు మెంబర్లు ప్రజలు ఎంపీడీవో సత్యనారాయణకు ఫిర్యాదు అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ గ్రామపంచాయతీలో పనులు అంతంత మాత్రం జరుగుతున్న నిధులు మాత్రం ఆరు నెలల్లో దాదాపుగా 11 లక్షల రూపాయలు విత్ డ్రా చేసిన విధానానికి గ్రామ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.గత కొన్ని రోజుల క్రితం ఒక వార్డ్ మెంబర్ పంచాయతీ లెక్కలు చెప్పమని కోరగా నువ్వెంత నీ స్థాయి ఎంత ఆఫ్ట్రాల్ వార్డు మెంబర్ నువ్వు నాకే లెక్కలు అడిగే స్థాయానిది అని దురుసుగా మాట్లాడారు. ఇలా అడ్డగోలుగా నిధులను దుర్వినియోగం చేసిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని వార్డు మెంబర్లు ,నాయకులు కోరుతున్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ వార్డుమెంబర్లు కంకర భూషణం, గడ్డం గోపాల్, మహమ్మద్ కరీం గ్రామస్తులు కొటంగారి శంకరయ్య, తంపులూరి నర్సింలు, దప్పు పెంటయ్య ఉన్నారు.

### మృతిరాలి కుటుంబానికి ఆర్థికసహాయం
## అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

- సర్పంచ్ భవాని బాలకిషన్
- మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్



**మర్కూక్ జులై 27 (ప్రజాజ్యోతి)** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం సమాజ బాధ్యత అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతిచెందిన రాజంగారి సత్తెమ్మ కుటుంబానికి స్థానిక ప్రజాప్రతినిధులు తాజా ,మాజీ ఎంపీపి పాండు గౌడ్, సర్పంచ్ భవాని బాలకిషన్, మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, గ్రామ పెద్దలు, దాతలు కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,మనోధైర్యాన్ని ఇచ్చారు క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని అన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కర్రోల్ల నర్సింలు, దుబ్బాసి బాలయ్య, శ్రీగిరిపల్లి కృష్ణ, మాజీ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరోళ్ళ కర్ణాకర్, రాజంగారి దేవయ్యా, యముడాల లక్ష్మణ్, బిక్షపతి, నర్సింలు, గిద్దెల బిక్షపతి, కొండనోళ్ళ నరేష్, కొండనోళ్ళ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**సిద్దిపేట రూరల్,జూలై 27,(ప్రజాజ్యోతి):** జిల్లాలోని విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోందని, ముఖ్యంగా కేసీఆర్ నగర్ డబుల్ బెడ్రూమ్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాత్రూంల పక్కనే తరగతులు వినాల్సిన పరిస్థితి దురదృష్టకరమని ఆయన అన్నారు. ఆ పాఠశాలకు తక్షణమే శాశ్వత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత విద్య అమలు, ఫీజుల నియంత్రణ, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీల చెల్లింపు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం, అదనపు బిసి, ఎస్సి హాస్టళ్ల ఏర్పాటు, ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, సంక్షేమ హాస్టళ్లలో మెనూ అమలు చేయని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

### పాత యూనిఫామ్‌లే..
## 40 రోజులు గడిచినా కొత్త యూనిఫామ్‌లు ఇవ్వలేదు



**సిద్దిపేట,జూలై 27,(ప్రజాజ్యోతి):** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు 40 రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇప్పటికీ కొత్త యూనిఫామ్‌లు పంపిణీ చేయకపోవడం పట్ల బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సిద్దిపేట జిల్లాలోని 980 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 73 వేల మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ, వారికి ఇప్పటికీ కొత్త యూనిఫామ్‌లు అందక పాత యూనిఫామ్‌లతోనే పాఠశాలలకు హాజరవుతున్నారన్నారు. కొత్త తరగతిలో చేరినా పాత దుస్తులతోనే బడికి రావాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్‌లను అత్యవసరంగా పంపిణీ చేయాలని బిఆర్ఎస్వి డిమాండ్ చేసింది. ఆలస్యం కొనసాగితే విద్యార్థులతో కలిసి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు రెడ్డి యాదగిరి, కంకటి నవీన్ గౌడ్, కోడూరి శ్రీనివాస్, కుర్మ నరేష్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, కమల్ యాదవ్, వాటు చింటు, చెట్టుపల్లి భానుచందర్, అప్పాల శేఖర్, గుర్రం సతీష్ రెడ్డి, శిబ్బుల సందీప్, గుండెల్లి నాగరాజు, ఇమ్రాన్, సాయి గౌడ్, అరవింద్, సాయి కిరణ్, రాజశేఖర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక సేవలో మరోసారి హరీష్ రావు చేయూత



**సిద్దిపేట, జూలై 27 (ప్రజాజ్యోతి):** ఆధ్యాత్మిక, ధార్మిక సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. సిద్దిపేట పట్టణం 26వ వార్డులోని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర దేవాలయం ప్రాంగణంలో నిర్మిస్తున్న అన్నదాన భవనానికి మూడు లక్షల విలువైన గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు. భక్తులకు అన్నదాన సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన భవనం నిర్మిస్తున్నట్లు కమిటీ సభ్యులు హరీష్ రావుకు వివరించి సహాయం కోరగా, వెంటనే స్పందించిన ఆయన భవన నిర్మాణానికి అవసరమైన గ్రానైట్‌ను అందించారు. హరీష్ రావు తరఫున మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్, అనగోని వినోద్ గౌడ్ తదితరులు గ్రానైట్‌ను ఆలయ కమిటీ సభ్యులకు అప్పగించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ, సిద్దిపేటలోని ఆలయాలు, అన్నదాన భవనాల అభివృద్ధికి హరీష్ రావు నిరంతరం సహకరిస్తున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో ప్రభుత్వ పరంగా, ప్రస్తుతం వ్యక్తిగతంగా కూడా ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహాయాన్ని అందిస్తూ ఆధ్యాత్మిక సేవలో ముందుంటున్నారన్నారు.గ్రానైట్ విరాళం అందించిన హరీష్ రావుకు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, కమిటీ ప్రతినిధులు, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరుతడి పంటలు మాత్రమే పండించండి

- జిల్లాలో లోటు వర్షపాతం • నీటి వృధాను అరికట్టండి
- ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి • విత్తనమేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేటఅర్బన్, జూలై27 (ప్రజాజ్యోతి):-** వర్షబావ పరిస్థితులను ఎదుర్కొనేందుకుసిద్ధంగా రైతులు ఆరుతడి పంటలు మాత్రమే పండించాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. మూడు రోజులపాటు జరిగే విత్తనమేళా కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విత్తన మేళాను ప్రారంభించి రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురియడం లేదని, జిల్లాలో సాధారణంగా 256 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సింది ఉండగా కేవలం జిల్లాలో 176 మిల్లీమీటర్ల వర్షపాతం



మాత్రమే నమోదు అయిందన్నారు. జిల్లాలో అన్ని మండలాలలో లోటు వర్షపాతం ఉందని హుస్నాబాద్, వర్గల్, ములుగు మండలాల్లో తీవ్ర వర్ష భావం ఉందని అన్నారు. నారువేసే సమయానికే ఇలా ఉంటే వరి కోత సమయం వరకు వరికి నీళ్లు ఎలా అందుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం ఆరుతడి పంటలు పండించుకునే విధంగా రైతులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. వరి పండిస్తే ఒక ఎకరాకి ఒక రోజుకు 25 వేల లీటర్ల నీరు అవసరమని అదే నీటితో ఆరు నుండి ఎనిమిది ఎకరాల్లో మెట్ట పంటలను పండించవచ్చని అన్నారు. ఆరుతడి పంటలు పండిస్తే ఆదాయం రావడంతో పాటు నీటివినియోగం తగ్గుతుందని అన్నారు. ఈనెల 31 వరకు మొక్కజొన్న, పెసలు, మినుములు, అలసందలు, వేరుశనగ మొదలగు పంటలను వేసుకోవచ్చని, వర్షాభావ పరిస్థితుల్లో పండే రాగులు, కందులు, పొద్దుతిరుగుడు, మిల్లెట్స్, కొర్రలు, అరికెలు, ఆముదం తదితర పంటలను ఆగస్టు 30 వరకు విత్తుకోవచ్చని అన్నారు. రైతులు భూములను ఖాళీగా వదలకుండా ఖచ్చితంగా ఆరుతడి పంటలు వేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ వేసుకుంటే డ్రిప్, అంతరపంటలకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. జిల్లాలో కూరగాయలు, ఆకుకూరలకు మంచి మార్కెటింగ్ ఉందని కూరగాయలు పండించాలన్నారు. విబి జి రాంజీ, తెలంగాణ జలసిరి పథకాల ద్వారా వర్షపు నీటిని ఒడికట్టి భూగర్భ జలాలు పెంచుకునేలా ఫామ్ పాండ్ నిర్మించుకోవాలనీ తద్వారా భూగర్భ జలాల పెంపుతో పాటు చేపల పెంపకం కు, కూరగాయలు ఇతర పంటలు వేసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. బోర్ వెల్స్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ నిర్మించి నీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకెలా చూడాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ టాప్ నుండి వచ్చే నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. గత రబీ సీజన్లో రికార్డు స్థాయిలో 5 లక్ష 25 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని ధాన్యానికి రెండు సంవత్సరాల వరకు ఇబ్బంది లేదు అని తెలిపారు. ఎలాంటి పంటలు పండించిన రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని మీ



అనుభవాలను ఉపయోగించుకొని లాభదాయక పంటలు పండించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా జిల్లా ఉద్యానవనాధికారి సువర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్, స్థానిక సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్, వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్వోలకు ఫారాలు త్వరగా అందజేయాలి



**సిద్దిపేట, జూలై 27 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి త్వరగా బీఎల్వోలకు అందజేయాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పిలుపునిచ్చారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని 9, 10, 11, 12 వార్డుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఐఆర్ గడువు ముగియడానికి కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకుని ఇంకా సమర్పించని ఓటర్లను గుర్తించి, బీఎల్వోలతో కలిసి వారి ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించి ఫారాలను నింపించి వెంటనే అందజేసేలా చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, నిర్లక్ష్యంతో ఓటు హక్కును కోల్పోవద్దని కోరారు.ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైన హక్కు అని పేర్కొన్న వారు, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సిద్దిపేటలో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు రైసుద్దీన్, వహాబ్, దేశాటి నరేష్, పవన్, ఇమ్రాన్, చంది శ్రీను, సలీం, విజయ్, డానియల్, దస్తగిరి, స్రవంతి, సంతోషి, అరవింద్, ఆతిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు సాగు చేయాలి



**చిన్నకోడూరు, జూలై 27 (ప్రజాజ్యోతి):-** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారి జయంత్ కుమార్ కోరారు. సోమవారం నాడు చిన్నకోడూరు రైతువేదికలో విత్తనమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.తహశీల్దార్ సలీం, ఎంపీడీఓ జనార్ధన్, ఎంపీఓ శ్రీనివాస్ రావు హాజరై రైతులకు ఆరుతడి పంటలసాగు,అధిక లాభాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న విత్తనమేళాలో కంది, పెసర, మినుములు, వివిధ కూరగాయల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని అధికారులు కోరారు.

## గాజుల గలగల.. గోరింటాకు పరిమళం

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు



**చేర్యాల,జూలై 27(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, అరుణమ్మ ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొమ్మూరి ప్రియాంక రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రియాంక రెడ్డి మాట్లాడుతూ ఆషాఢ మాసానికి తెలుగు సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉందన్నారు. తెలంగాణలో ఆషాఢ మాసంలో గోరింటాకు, గాజుల కార్యక్రమాలను మహిళలు సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలందరికీ ఆమె పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మహిళలకు గాజులు తొడిగించి, గోరింటాకు పెట్టారు. అనంతరం మహిళలంతా పరస్పరం గోరింటాకు పెట్టుకుంటూ ఆనందంగా గడిపారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు జయప్రద, తోళ్ల రాజేశ్వరి, రేకులపల్లి రాజేశ్వరి, కుట్లపల్లి వినోద, శనిగరం లక్ష్మి, శోభ, మల్లిగారి అనిత, కళ్యాణి, కావ్యశ్రీ, నీబేగం, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### నేషనల్ ఉమెన్ లీడర్షిప్
## అవార్డుకు నరసవ్వ ఎంపిక



**సిద్దిపేటఅర్బన్, జూలై 27 (ప్రజాజ్యోతి):-** సామాజిక సేవ, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, తెలంగాణ ఉద్యమంలో విశేష కృషి చేసిన ప్రముఖ మహిళా నాయకురాలు సిద్దిపేట అర్బన్ మండలం బక్రీచెప్యాల కు చెందిన నెల్లుట్ల నరసవ్వ బహుజన సాహిత్య అకాడమీ ప్రకటించిన నేషనల్ ఉమెన్ లీడర్షిప్ అవార్డు -- 2026కు ఎంపికయ్యారు. అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం నరసవ్వను పలువురు అభినందించారు. ఇందిరా కాంతి పథకం స్వయం సహాయక సంఘాల ఉద్యమంలో చేరి మహిళలను సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామంలో మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలకు కృషి చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆమె కీలక పాత్ర పోషించారు. సామాజిక సేవా రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుటుంబాలకు అండగా నిలిచి అనేక కుటుంబాలకు ఆర్థిక, సామాజిక సహాయం అందించారు. ఆమె చేసిన విశేష సేవలను గుర్తిస్తూ బహుజన సాహిత్య అకాడమీ ఈ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డుకు ఎంపిక చేసిందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు ,అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు, గుర్రాల శ్రీనివాస్, కుంబాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు కలాం ఆదర్శం

- నాగపురి ఉన్నత పాఠశాలలో నివాళులు



**చేర్యాల,జూలై 27(ప్రజాజ్యోతి):** భారతదేశ మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన డా. ఏపీజే అబ్దుల్ కలాం గారి 11వ వర్ధంతిని చేర్యాల మండలంలోని నాగపురి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టే అయిలయ్య మాట్లాడుతూ... భారతదేశ ముద్దుబిడ్డ, రక్షణ, సాంకేతిక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు. ఆయన పట్టుదల, నిరంతర శ్రమ, క్రమశిక్షణ నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తి అని కొనియాడారు. కలాం కలలు కన్న అభివృద్ధి చెందిన భారతావనిని నిర్మించేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నిరూపమ, విజయ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, రాజేశ్వరి, కనక లింగం, ధనలక్ష్మి, శ్రీధర్, స్వామి, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.20 లక్షల విలువైన చెత్త సేకరణ వాహనాల ప్రారంభోత్సవం





**మోమిన్‌పేట్ 27 (ప్రజా జ్యోతి) :** గ్రామంలో పారిశుధ్య సేవలను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.20 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలను సోమవారం ఎంపీడీవో సృజన సాహిత్య, గ్రామ సర్పంచ్ సంధ్యా సుభాష్ గౌడ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటింటి చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామస్తులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది ఎంపీడీవోను సృజన సాహిత్య, తాసిల్దార్ మునీరుద్దీన్ అధికారులను సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాజ మల్లయ్య ఎంపీఓ సంజయ్ కుమార్, ఆర్ ఐ గోవర్ధన్, కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు మహమ్మద్ అప్సర్, శోభన్, రమేష్, జ్యోతి, పాండు, లావణ్య, స్వాతి, అనిత, సువార్త, సురేష్, అంజన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అడ్వకేట్ శివానంద్ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న పలువురు నాయకులు, పలువురు అడ్వాకెట్లు, జర్నలిస్టు కాలనీ వాసులు**









**కుత్బుల్లాపూర్ జూలై 27(ప్రజా జ్యోతి) :** గాజులరామారం సర్కిల్ మహాదేవపురం డివిజన్ యండమూరి లేఔట్ కాలానివాసి, బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ మాడపాటి శివానంద్ జన్మదిన వేడుకలు సోమవారం గాజులరామారంలోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పలువురు ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కాలానివాసులు హాజరై శివానంద్‌కు శాలువా కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ రామారావు వీణా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బక్క శంకర్ రెడ్డి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ జిల్లా కోర్టుల న్యాయవాదుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా మహాదేవపురం డివిజన్‌లోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల వ్యాపారవేత్తలు, హిందూ సంఘాల నాయకులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టుల బృందం ఈ వేడుకలకు హాజరై అడ్వకేట్ శివానంద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, జర్నలిస్ట్ అసోసియేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ లు గణేష్, బాలరాజ్, కే.ఎస్. రాజు, బక్కని పాండు ముదిరాజ్, యాకూబ్, శివకుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. వేడుకలు ఆత్మీయ వాతావరణంలో నిర్వహించగా, హాజరైన వారు శివానంద్ సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడుతూ ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సంక్షేమమే పరమావధిగా, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూలై 27(ప్రజా జ్యోతి) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. అనంతరం గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలవగా, ఎమ్మెల్యే శ్రావణ్ ను శాలువాతో సత్కరించి పుట్టినరోజు ఆశీస్సులు అందజేశారు.

## మైనారిటీ వసతి గృహం ప్రహరీ గోడ తక్షణమే నిర్మిస్తాం

- వసతి గృహాన్ని సందర్శించిన. తాండూరు చైర్ పర్సన్
- విద్యార్థుల సమస్యలపై అరా తీశారు
- విద్యార్థిగా తో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన
- మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి
- వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్



**తాండూరు జులై 27 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణ శివారు హైదరాబాద్ రోడ్డు మార్గంలో కొనసాగుతున్న బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల ప్రహరీ గోడ వెనుక వైపు పాక్షికంగా కూలి కూలిపోయింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఘటన స్థలానికి చేరుకొని కూలిన ప్రహరీ గోడను పరిశీలించారు. వెంటనే ఇట్టి ప్రహరీ గోడ నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం వసతి గృహంలోని పరిసరాలను తనిఖీ చేసి, విద్యార్థుల భద్రతకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో ముచ్చటించిన చైర్‌పర్సన్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యతను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వసతి గృహం నిర్వాహకులను ఆదేశించారు. కూలిన ప్రహరీ గోడ స్థానంలో తక్షణమే కొత్త గోడ నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మున్సిపాలిటీలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం..

**- 72 శాతం ధృవీకరణ పూర్తి - 13వ వార్డులోని సిద్ధార్థ పాఠశాల సహాయ కేంద్రంలో ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ**

**- పరిగి -54లో 81 శాతం ఓటరు వివరాల ధృవీకరణ**



**పరిగి, జూలై 27 (ప్రజాజ్యోతి) :** ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ--2026 (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఖాన్ కాలనీలోని సిద్ధార్థ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో పోలింగ్ కేంద్రాలు 214, 215 పరిధికి చెందిన బీఎల్ఓలు ఓటర్ల నుంచి గణన పత్రాలను స్వీకరించి, వాటి డిజిటలైజేషన్ అలాగే ధృవీకరణ పనులను చేపడుతున్నారు.

జూలై 27 సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉన్న నివేదిక ప్రకారం, 54 పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో 2,76,260 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 100 శాతం పంపిణీ పూర్తయింది. వాటిలో 2,16,858 ఫారాలు డిజిటలైజ్ చేయబడి 78.50 శాతం పురోగతి నమోదైంది. పరిగి మున్సిపాలిటీలో మొత్తం 27,635 మంది ఓటర్లకు సంబంధించిన ఫారాలు పంపిణీ చేయగా, 19,424 ఫారాలు డిజిటలైజ్ చేయబడి 70.29 శాతం పురోగతి నమోదైంది. ఇప్పటివరకు 20,022 ఫారాలు ధృవీకరించబడగా, మొత్తం ధృవీకరణ శాతం 72కు చేరుకుంది.

అసెంబ్లీ పరిధిలో పరిగి రూరల్ మండలం 88 శాతం ధృవీకరణతో ముందంజలో ఉండగా, కుల్కచర్ల అలాగే గండీడ్ మండలాలు 83 శాతం, పూడూరు 82 శాతం, దోమ 81 శాతం, చౌడాపూర్ 80 శాతం, మొహమ్మదాబాద్ 77 శాతం ధృవీకరణతో కొనసాగుతున్నాయి.

మొత్తంగా 305 మంది బీఎల్ఓలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొంటుండగా, ఇప్పటివరకు 2,23,896 ఓటరు వివరాల ధృవీకరణ పూర్తై 81 శాతం పురోగతి సాధించినట్లు ఎన్నికల శాఖ అధికారులు తెలిపారు. ఓటర్లు తమ వివరాలను సకాలంలో సమర్పించి, జాబితా సవరణ ప్రక్రియకు సహకరించాలని అధికారులు కోరారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





**- గ్రామాల్లో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేయాలి**
**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**- శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, అధికారులతో సమీక్షా సమావేశం**
**- పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, జూలై 27 (ప్రజా జ్యోతి) :** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ ఎంపీడీవో మున్ని అధ్యక్షతన సోమవారం శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులు అధికారులతో అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రగతి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, మరియు మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. పెండింగ్లో ఉన్న ఇందిర నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్, ఎంపీఓ రమేష్ గౌడ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి కోర్టులో న్యాయవాదుల బోనాల సందడి





**శేరిలింగంపల్లి, జూలై 27 (ప్రజాజ్యోతి):**

కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై ఆదివారం నాడు ఆషాడ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. కోర్టు ఆవరణలో ప్రత్యేకంగా మహిళ న్యాయవాదులు బోనాలను అలంకరించి పోతురాజుల విన్యాసాలతో భారీ సంఖ్యలో న్యాయవాదులు ఊరేగింపుగా బోనాలను ముళ్ళు కత్వ చెరువు గట్టుపై కట్ట మైసమ్మ ఆలయములో బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమములో కూకట్పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే.సురేందర్,ఉపాధ్యక్షులు బి. సత్యనారాయణ, కే.శ్రీదేవి, మహిళ సెక్రెటరీ పి.హెచ్ ప్రత్యూష, ఇతర కార్యదర్శులు, సభ్యులు, న్యాయవాదులు,పెద్ద సంఖ్యలో కార్యక్రమములో పాల్గొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.

## సీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో 45 ఫిర్యాదులు స్వీకరణ



**శేరిలింగంపల్లి, జూలై 27 (ప్రజాజ్యోతి) :**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. పౌరులు వివిధ పౌర సేవలకు సంబంధించిన సమస్యలను వినతిపత్రాల రూపంలో సమర్పించగా, సంబంధిత విభాగాధిపతులు వాటిని పరిశీలించారు.

**విభాగాల వారీగా అందిన ఫిర్యాదులు...:** టౌన్ ప్లానింగ్ -- 25,ఇంజినీరింగ్ -- 11,ఫైనాన్స్ ఉ అకౌంట్స్ -- 2శానిటేషన్ -- 2అడ్మినిస్ట్రేషన్ -- 1,

చెరువులు (లేక్స్) -- 1,ప్రాజెక్టులు -- 1 రెవెన్యూ (ఆస్తి పన్ను) -- 1,అర్బన్ బయోడైవర్సిటీ -- 1స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు పారదర్శకంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ ఐడి కేటాయించబడింది.ప్రజావాణి సందర్భంగా విభాగాధిపతులు ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులు తమకు కేటాయించిన గ్రీవెన్స్ ఐడి ద్వారా ఫిర్యాదు స్థితిని తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని పేర్కొంది.

## పట్నం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కొప్పుల అనిల్ రెడ్డి



**పరిగి, జూలై 27 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి వారి తల్లి రుక్కమ్మ పరమపదించిన విషయం తెలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుక్కమ్మ మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## ఏసీబీ వలలో జీపీఓ జగదీశ్

**కళ్యాణలక్ష్మి దరఖాస్తుకు లంచం డిమాండ్..**

**- రూ.6 వేల డిమాండ్.. రూ.2 వేల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు**




**పరిగి, జూలై 27 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా దోమ మండలంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడుల్లో గ్రామ పంచాయతీ అధికారి జగదీష్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. మోత్కూరు గ్రామానికి చెందిన ఎర్రోళ్ల ఎల్లమ్మ తన కుమార్తె కవిత వివాహానికి సంబంధించిన కళ్యాణలక్ష్మి పథకం పంచనామా కోసం జీపీఓ జగదీష్‌ను ఆశ్రయించింది. పంచనామా నిర్వహించడానికి రూ.6 వేల లంచం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసినట్లు సమాచారం. ఎల్లమ్మ ఈ విషయాన్ని గ్రామానికి చెందిన రంగంపల్లి చెన్నయ్యకు తెలియజేయగా, ఆయన ఏసీబీ అధికారులను సంప్రదించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం సోమవారం ఉదయం మోత్కూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో చెన్నయ్య రూ.2 వేల లంచం జీపీఓ జగదీష్‌కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం నిందితుడిని దోమ తహసీల్దార్ కార్యాలయానికి తరలించి విచారించగా, లంచం డిమాండ్ చేసిన విషయాన్ని అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరచి జైలుకు తరలిస్తున్నట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఏసీబీ రేంజ్ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు.

## సర్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న తహశీల్దార్, ఎంపీడీవో



**బషీరాబాద్ జూలై 27 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్,షాహిదా బేగం, ఎంపీడీవో సంపత్ కుమార్, సూపర్వైజర్, బిఎల్ వోలు, బూతు స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంలో తహశీల్దార్ షాహిదాబేగం మాట్లాడుతూ ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిబంధనాల ప్రకారంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనర్హులు పేర్లు తొలగింపు, వివరాల సవరణ, చిరునామ మార్పులు వంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏయాస్‌డి (ఆబ్సెంట్, సిఫ్ట్ టింగ్, డెత్ ) వాటిని ముఖ్యంగా పరిశీలించి నమోదు చేసుకోవాలని సూచించారు. బిఎల్ వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి ఎలాంటి పొరపాట్లు లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగార్జున రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, జిపిఓ బుగ్గయ్య, అంగన్వాడీ టీచర్స్ బూతు లెవల్ ఏజెంట్ రవీంద్ర సింగ్, రాజు కులకర్ణ, నర్సింలు రాము నాయక్, కాళీద్, సునీల్ ప్రసాద్, జమీర్,బాలే సాబ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే పరమావధిగా, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూలై 27(ప్రజాజ్యోతి) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. అనంతరం గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలవగా, ఎమ్మెల్యే శ్రావణ్ ను శాలువాతో సత్కరించి పుట్టినరోజు ఆశీస్సులు అందజేశారు.

# టఫ్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

కరీంనగర్ కలెక్టరేట్,జూలై 27( ప్రజాజ్యోతి ) తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్)లో భాగమైన, టఫ్‌కు అనుబంధంగా పనిచేసిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 29న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు టఫ్ పూర్వ



జిల్లా అధ్యక్షుడు బొల్లం లింగమూర్తి, పూర్వ జిల్లా కార్యదర్శి బిజిగిరి నవీన్ కుమార్ తెలిపారు.కరీంనగర్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం జూలై 30, 2026ను కటాఫ్ తేదీగా ప్రకటించిన నేపథ్యంలో ఉద్యమకారుల వివరాలు, ఆధారాలు సేకరించి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. టఫ్‌లో భాగమైన 40 ఉద్యమ సంఘాల ప్రతినిధులు తమ ఉద్యమ వివరాలు, ఉద్యమకారుల జాబితాలు, ఆధారాలతో సమ్మేళనానికి హాజరుకావాలని కోరారు.ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు, కేసుల ఉపసంహరణ, పారితోషికం, ఇళ్లు, ఉద్యోగాలు, పెన్షన్, విద్యా–ఉద్యోగాల్లో ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చించి, సమగ్ర నివేదికను జూలై 30న ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గొడిశాల రమేష్ గౌడ్, పామరాజు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,జులై 27(ప్రజాజ్యోతి ) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా



అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 250 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి....

ఎల్లారెడ్డిపేట జూలై 27 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని బండ లింగంపల్లిగ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి ఒక షెడ్ లో జూదం ఆడుతున్నారని పక్కా సమాచారంతో ఏఎస్ఐ తన సిబ్బందితో కలిసి దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు పోలీసుల రాకను దూరం నుంచి గమనించి అక్కడి నుంచి పారిపోయారు మిగతా ఇద్దరు వ్యక్తులు జూదం ఆడుతూ కనిపించగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్ ఒక ఆటో ప్లేయింగ్ కార్డ్స్ మరియు నగదు 3,360/-రూపాయలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఐదుగురిపై కేసు నమోదు అయిందని ఎల్లారెడ్డిపేట ఏఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్యను అందించాలి..

పెద్దపల్లి ప్రతినిధి జూలై 27 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టి యు డబ్ల్యూజే హెచ్ 143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, టెంజు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్- 143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని, మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వారి పిల్లలందరికీ రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50% రాయితీ విద్యను అందించారని, కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిని సావధానంగా ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కోయ శ్రీహర్ష



జర్నలిస్టుల అక్రిడేషన్ తో పాటు, జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం పట్ల జర్నలిస్టుల తరపున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గత రెండు విడతలుగా 450 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించారని, ఇంకా మిగిలిన ఉన్న జర్నలిస్టుల పట్ల సైతం కలెక్టర్ సానుబుద్ధితో ఉండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని వందకు వందశాతం అర్హత గల జర్నలిస్టులందరికీ అక్కడేషన్ కార్డు ఇచ్చుకునే అవకాశం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిప్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్ యాదవ్, కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్, చేగొండ రవి కుమార్ యాదవ్, మాచర్ల వంశీ, తిప్రి సుధాకర్ గౌడ్, సుంకే రాజు, మార్వాక అంజి, తూర్పాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# ఆర్ఓబి పనులు మరింత వేగవంతం చేయండి..

కరీంనగర్ బ్యూరో, జులై 27( ప్రజాజ్యోతి ) కరీంనగర్– చొప్పదండి ప్రధాన రహదారిపై తీగలగుట్టపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఓబి నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతి, ఇప్పటికే పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులపై ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు నాలుగు వైపులా నిర్మించాల్సిన సర్వీస్ రోడ్లు, భూసేకరణ ప్రక్రియ, డ్రైనేజీ, ఇతర అనుబంధ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించాలని, పనుల నాణ్యతలో రాజీ పడొద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని, నిర్మాణ ప్రాంతంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణం ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, వాటి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన రెవెన్యూ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.ఆర్ఓబి పూర్తయితే కరీంనగర్–
చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు రైల్వే గేటు వద్ద ఏర్పడే నిరీక్షణకు ముగింపు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. నిర్మాణ పనుల అమలులో ఎదురయ్యే సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు




సూచించిన కలెక్టర్, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, డీఈ కిరణ్, ఏఈ మధు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి, ప్రతినిధి జూలై – 27 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల లలో ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. MJP గురుకుల బాలుర జూనియర్ కళాశాల లలో ఎంపీసీ (MPC), బైపీసీ (BiPC) గ్రూపులు, బాలికల జూనియర్ కళాశాలలలో ఎంపీసీ (MPC), బైపీసీ (BiPC), సీఈసీ (CEC) గ్రూపులలో పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందుబాటులో ఉన్న సీట్లు, పదవ తరగతి మార్కులు మరియు రిజర్వేషన్ కేటగిరి ప్రకారం కేటాయించబడుతాయి. మార్చి–2026లో పదో తరగతి (SSC) ఉత్తీర్ణులై, 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని పేర్కొన్నారు.ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు SSC మార్కుల మెమో జిరాక్స్, ఆధార్ కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్, SSC బోనఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.జూలై 28, 2026 (మంగళ వారం) ఉదయం 10.00 గంటలకు భూపతిపూర్ (క్రాస్ రోడ్), రాజీవ్ రహదారి, సుల్తానాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత తేదీన అవసర



మైన ధ్రువపత్రాలతో స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావాలని, అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9550446246 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# గంభీరావుపేట మండల బీజేవైఎం నాయకులు ముందస్తు అరెస్టు

గంభీరావుపేట జులై 27 (ప్రజా జ్యోతి) సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి వెళ్తున్న గంభీరావుపేట బీజేవైఎం నాయకులను స్థానిక పోలీసులు సోమవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా



నాయకులు పరుశురాం గౌడ్ మాట్లాడుతూ,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలని క్యాంప్ కార్యాలయానికి వెళితే అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ టూరిస్ట్ ఎమ్మెల్యే గా మారారని మండిపడ్డారు. సిరిసిల్లలో వారానికి రెండు రోజులు ఇక్కడే ఉంటానని చెప్పి ప్రజలకు మాయమాటలు చెప్పారని అన్నారు. ఇట్టి ముందస్తు అరెస్టులో శ్రావణ్ యాదవ్ తో పాటు పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

ఇల్లందకుంట, జూలై 27(ప్రజా జ్యోతి): ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ వానాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి ముప్పిడి సూర్యనారాయణ సూచించారు. సోమవారం సిరిసేడు రైతు వేదికలో నిర్వహించిన విత్తనమేళా కార్యక్రమంలో రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటి వసతి లేని రైతులు పప్పుదినుసులు, నూనెగింజల పంటలు, చిరుధాన్యాలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను



దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం అందించే పంటలను ఎంపిక చేసుకోవడం రైతులకు మేలు చేస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) సంగీత, రాకేష్, మమతతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు

# భూభారతి రీ సర్వే పై అవగాహన

చొప్పదండి, జూలై 27 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామంలో సోమవారం భూభారతి రీసర్వే పై గ్రామ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా తహసీల్దార్ నవీన్ కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.నవీన్.కుమార్ తో పాటు ఏడి కిషన్ రావు, ఎంపీడీవో వేణుగోపాలరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ రామేశ్వర గణపతి, సర్పంచ్ వేణుగోపాలరాజు,సర్వేయర్ శ్రీనివాస్, ఆర్ ఐ త్రిపాల్ సింగ్,గ్రామపాలన అధికారి వీరేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఉప సర్పంచ్ తిరుపతి,వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### ...ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్


పెద్దపల్లి, ప్రతినిధి జూలై 27 ప్రజా జ్యోతి; అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం నగరానికి చెందిన సాదు సత్తెమ్మ తనకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల గోదావరిఖనిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీకి చెందిన జి. మల్లేశం హన్మండ్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 77ఇ లో 2 ఎకరాలు 28 గుంటల భూమి తాతల నుంచి వస్తుందని దాని వారసత్వ హక్కు దారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని



కలెక్టర్ తెలిపారు.ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట గ్రామానికి చెందిన గౌర వెంకటయ్య
మోసపూరితంగా తన కొడుకు పేరున తదనంతరం భార్య పేరును మార్పిడి చేసుకున్న ఇంటిని మళ్లీ తనపై మార్పిడి చేయాలని నాపై భౌతిక దాడికి పాల్పడే ఇంటి నుంచి వెళ్ళకూడదు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం : మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి ప్రతినిధి జులై 27 ప్రజా జ్యోతి; పెద్దపల్లి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ ఎదురుగా భారీ ధర్నాను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తక్షణమే స్పందించి సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత వంటి ప్రతిష్టంభనలను తొలగించాలని డిమాండ్ చేశారు. అసలే తీవ్ర వర్షం పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను మార్కెట్లో వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సెంటర్లలో రూ. 266.50 కి లభించాల్సిన యూరియా బస్తాను ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాల్లో చట్టవిరుద్ధంగా రూ. 320కి, డిఏపి బస్తాలను రూ.1350కి బదులు రూ.1750కి, ఎన్పికే (NPK) బస్తాలను రూ. 1400 కి బదులు రూ. 2300వరకు అధికధరలకు విక్రయిస్తూ వ్యాపారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు అంటగడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రైవేట్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి రైతన్నలకు సాగునీరును అందించాలని కోరారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల వ్యవసాయ మోటర్లు కాలిపోయి రైతులు ఆర్థిక నష్టాలకు గురవుతు




న్నారని పేర్కొన్నారు. 2014 ముందు రైతులు రాష్ట్రంలో ఎదుర్కొన్న విద్యుత్ సమస్యలను ప్రస్తుత అదే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గుర్తు చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించినట్లు నిరంతర 24గంటల ఉచిత విద్యుత్ ను నాణ్యమైన త్రీ ఫేస్ ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంట విక్రయించిన రైతులకు బర్దాన్ సంచుల డబ్బును వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగళ తిరుపతి రెడ్డి, నూనేటి సంపత్, మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం బైరం రామ్ రెడ్డి, రాజమల్లు, గణపతి, కొయ్యడ సతీష్ గౌడ్ సలేంద్ర రాములు, విన్నం రవీందర్ పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి విక్రమ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్, పడాల సతీష్ గౌడ్, తీగల సదయ్య, చీకటి పోచాలు, ముత్యాల రాజయ్య, రామ్ రెడ్డి, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెదగొని శ్రీకాంత్, దేవయ్య, నూనేటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిర్ హోస్టెస్ – ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

## ..అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 27 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అర్హులైన అవివాహిత బాల, బాలికలకు ఎయిర్ హోస్టెస్ – ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్ శిక్షణ అందించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. 17 నుంచి 24 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులైన అభ్యర్థులకు ఆరు నెలలపాటు శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణకు మొత్తం ఫీజు రూ.1,42,000 కాగా, ఇందులో రూ.1,09,000ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ భరిస్తారని తెలిపారు. అభ్యర్థులు కేవలం హాస్టల్ ఫీజుగా నెలకు రూ.5,500 చొప్పున ఆరు నెలలకు మొత్తం రూ.33,000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసి అర్హత సాధించిన వారికి దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో ప్యాసింజర్ సర్వీస్ అసిస్టెంట్ (PSA), బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సర్వీస్ (BHS), డిజి బడ్డీ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రారంభ వేతనం రూ.18,000 నుంచి రూ.25,000 వరకు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన అర్హులైన యువతీ, యువకులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన కోరారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఆగస్టు 14, 2026గా నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 99639 60063, 86881 06554 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# రైతు వేదికలలో విత్తన మేళా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంతకుంట జూలై 27(ప్రజజ్యోతి) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా 27-నుండి 29- వరకు జిల్లా వ్యాప్తంగా రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహించబడుతుందనీ అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రైతు వేదికలో రైతులకు ఆరుతడి పంటలు అయిన కంది, మొక్కజొన్న, పెసర, గడ్డి జొన్న వంటి ధృవీకరించిన విత్తనాలు అందుబాటులో ఉంటాయని మండల వ్యవసాయాధికారి జి ప్రవీణ్ సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు ఇల్లంతకుంట మండలంలోని
రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయగలరని తెలిపారు

## గోకినేపల్లి ప్రభుత్వ పాఠశాలలో
# ఘనంగా అల్పాహార పథకం ప్రారంభం

**ముదిగొండ జూలై 27(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న అల్పాహార పథకం కింద ముదిగొండ మండలం గోకినేపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం అల్పాహార కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మినేని రమేష్ బాబు, గోకినేపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు అల్పాహారం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ చేపట్టిన అల్పాహార పథకం ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఉదయం పూట పోషకాహారం అందించడం వల్ల విద్యార్థులు ఉత్సాహంగా తరగతులకు హాజరై,



ఏకాగ్రతతో చదువుకుని మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీగడ శ్రీనివాస్, పొన్నం రమేష్, తోటమళ్ల భారత్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు అల్పాహారం వడ్డించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అల్పాహార పథకాన్ని
# ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి

● నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి

**చింతకాని జులై 27ప్రజాజ్యోతి :**నాగులవంచ ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో..ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక అల్పాహార పథకాన్ని గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ..విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువులో మరింత ప్రతిభ కనబరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అల్పాహార పథకాన్ని అమలు చేస్తోంది.ఈ మంచి అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యార్థుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నందుకు వారికి



ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది, ఎనిమిదవ వార్డు సభ్యులు బాలకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహార పథకాన్ని
# ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి

● నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి

**చింతకాని జులై 27ప్రజాజ్యోతి :**నాగులవంచ ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో..ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక అల్పాహార పథకాన్ని గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ..విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువులో మరింత ప్రతిభ కనబరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అల్పాహార పథకాన్ని అమలు చేస్తోంది.ఈ మంచి అవకాశాన్ని ప్రతి





విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యార్థుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు, అధ్యాపకులు,సిబ్బంది, ఎనిమిదవ వార్డు సభ్యులు బాలకుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న
# అంశాలను సమర్థంగా అమలు చేయాలి

**పినపాక, జూలై 27 (ప్రజాజ్యోతి):** శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా కృషి చేయాలని మండల విద్యాధికారి (ఎంఈఓ) కొమరం నాగయ్య అన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి పినపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు విడతలుగా ఆరు రోజుల పాటు నిర్వహించిన ఇన్-సర్వీస్ ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శిక్షణలో పొందిన నైపుణ్యాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం సులభ బోధన పద్ధతులు, రెమిడీయల్



తరగతుల నిర్వహణతో పాటు శిక్షణలో వివరించిన ఇతర బోధనా విధానాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, రిసోర్స్ పర్సన్లు రాజేశ్వరరావు, కృష్ణయ్య, బాబురావు, షాలిని, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీఓ
# వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సంకీర్త్‌లకు ఘన సన్మానం

**పినపాక, జులై 27(ప్రజాజ్యోతి):** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీఓ వెంకటేశ్వరరావుతో పాటు పినపాక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సంకీర్త్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వారికి శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ, మండల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, మండల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉంటూ, మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు శ్రమించాలని కోరారు. తమపై నమ్మకంతో సహకరిస్తున్న కాంగ్రెస్ నాయకులకు, శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి జిల్లా సెక్రటరీ బోడ రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిమల్ల ప్రసాద్, సర్పంచులు, ఉప సర్పంచ్లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పర్యవేక్షణతో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

● రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

● నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలి

● రూ.61.50 లక్షల సుడా నిధులతో సీసీరోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షణతో నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్‌లో రూ.61.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి వర్యులు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో చేపట్టి పదికాలాల పాటు మన్నికగా ఉండే విధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు.



అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే పనులు మరింత నాణ్యతగా పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ఖమ్మం నగర అభివృద్ధికి వందల కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పిస్తోందని అన్నారు.ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.నగరంలో విశాలమైన రహదారులు, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పురోగతి పరిశీలించిన
## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పురోగతి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో వరద గండం లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఖానాపురం చెరువు అలుగు వరద పోటెత్తగా అనేక డివిజన్లు ముంపుకు గురయ్యాయని మంత్రి అన్నారు. వర్షాల వరద నీటిని తరలించేందుకు వంద కోట్ల తో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఖమ్మం నగరానికి తాగు నీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి అన్నారు.కృష్ణా నది నీళ్లు సరఫరా కానీ పక్షంలో గోదావరి నీళ్లతో పరిష్కారం చేయనున్నామన్నారు. గోదావరి జలాలు మున్నేరు వరకు తరలించామని తెలిపారు.ఖమ్మం నగరంలో వరద ముంపు తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. 200 కోట్లతో అమృత్ పథకం పనులు సాగుతున్నాయన్నారు.ఆటోమేషన్ విధానంలో అమృత్



పథకం ద్వారా రక్షిత తాగునీరు సరఫరా చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగు నీటి పథకం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల హక్కుల కోసం తెలంగాణ నుంచి ఢిల్లీలో గళమెత్తిన డబ్ల్యూజేఎఫ్

● జంతర్ మంతర్ ధర్నాకు జాతీయ మీడియా విస్తృత కవరేజ్

● దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై తెలంగాణ ముందుకు రావడం అభినందనీయం జాతీయ మీడియా ప్రతినిధులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు మామిడి సోమయ్య ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు విశేష స్పందన లభించింది. ఈ నిరసన కార్యక్రమాన్ని పలు జాతీయ మీడియా సంస్థలు విస్తృతంగా కవర్ చేయడం విశేషం.తెలంగాణ నుంచి జర్నలిస్టుల హక్కుల కోసం జాతీయ రాజధానిలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించడం అభినందనీయమని పలువురు జాతీయ మీడియా ప్రతినిధులు పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం,భద్రత,హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని వారు అభిప్రాయపడ్డారు.ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్ల 2019లో కరోనా సమయంలో జర్నలిస్టులకు రైల్వే పాసు రాయితీ సదుపాయాన్ని ఉపసంహరించడం



జరిగిందిమరియు జాతీయస్థాయిలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో జర్నలిస్టులకు సంబంధించి ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని దాని ద్వారా అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఉచిత హెల్త్ కార్డ్స్ ఇళ్ల స్థలాలు పిల్లలకు విద్య వైద్యం ఉచితంగా అందించాలని వారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా టీడబ్ల్యూజేఎఫ్ చేపట్టిన ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ,జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.దేశంలోని ప్రతి పాత్రికేయుని హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.జాతీయ మీడియా విస్తృత కవరేజ్ తో ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కు దక్కిన గుర్తింపుగా పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ,అర్వపల్లి నగేష్,కోశాధికారి వేములకొండ,రమేష్ ,నేషనల్ కౌన్సిల్ మెంబర్ వెలుగోటి వెంకట్ జిల్లా సభ్యులు,మామిడాల కిరణ్,కప్పల మధు,గుజ్జు గోపాలకృష్ణ,వెలిశెట్టి రామకృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

● తోగూడెం అక్రమ మైనింగ్‌పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

● సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 27, (ప్రజాజ్యోతి)** పాల్వంచ మండలం తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ వ్యవహారంపై తక్షణమే సమగ్ర, విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్ కారణమేదట ధర్నా నిర్వహించారు, అనంతరం పలు డిమాండ్లతో కూడా వినతిపత్రాన్ని కలెక్టర్ని కలిసి ప్రతిపత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్,జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ, 29-06-2026న ఇదే అంశంపై జిల్లా కలెక్టర్‌కు సమగ్ర వినతిపత్రం సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజాస్వామ్య పద్ధతిలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ కారణంగా ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, గిరిజనుల హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని, సహజ వనరులు , పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన పేర్కొన్నారు.జిల్లా మైనింగ్ శాఖ అధికారులు తోగూడెం ప్రాంతంలోని క్వారీలను ఇప్పటికే మూడుసార్లు సీజ్ చేశామని ప్రకటించడం ద్వారా అక్కడ అక్రమ మైనింగ్ జరిగినట్లు వారే అంగీకరించినట్లేనని అన్నారు. అయినప్పటికీ ప్రతి సారి కొద్దిరోజుల పాటు మాత్రమే సీజ్ చేసి తిరిగి అక్రమ తవ్వకాలు కొనసాగేందుకు అవకాశం కల్పించడం వెనుక ఉన్న కారణాలను వెలికితీయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఎనిమిది, తొమ్మిది నెలల విరామాలతో నామమాత్రపు చర్యలు తీసుకోవడం, ప్రజలు ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే తాత్కాలిక చర్యలు చేపట్టడం, అనంతరం మళ్లీ అక్రమ మైనింగ్‌కు అవకాశం కల్పించడం వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం



జరిగిందని ఆరోపించారు. అక్కడ జరిగిన తవ్వకాల అసలు పరిమాణాన్ని నమోదు చేయకుండా తక్కువగా చూపించి ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీని తగ్గించడం ద్వారా ప్రజాధనాన్ని దోచుకున్నారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం కింద కోరిన వివరాలకు వాస్తవాలను దాచిపెట్టి అన్ని క్వారీలకు అనుమతులు ఉన్నట్లు తప్పుడు సమాచారం ఇవ్వడం అత్యంత బాధ్యతారాహిత్యమని, దీనిపై కూడా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.పర్యావరణ అనుమతులు, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి , మార్గదర్శకాలు , ఇతర చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమ మైనింగ్ కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ వ్యవహారంపై , నిష్పాక్షిక విచారణ జరిపి జిల్లా మైనింగ్ శాఖ అధికారుల పాత్రను కూడా విచారించాలని, అక్రమ మైనింగ్ నిర్వహించిన వారితో పాటు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో డిమాండ్ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకొని గిరిజనుల హక్కులు, సహజ వనరులు, పర్యావరణం, ప్రభుత్వ ఆదాయాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమానికి భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంపూర్ణ మద్దతును తెలియజేశారుఈ ముట్టడి కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, భారతీయ గోర్ బంజారా పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ రమేష్ నాయక్, బోడ సీతారాం నాయక్, రమేష్ నాయక్, వైరా ఇన్చార్జి గణేష్ నాయక్, పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ కార్తీక్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధర్మ సోత్ పవన్ కళ్యాణ్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడా బాలునాయక్, మాలోత్ రాందాస్ నాయక్, బట్టు రవి నాయక్ గిరిజన నాయకులు, యువజన ప్రతినిధులు, మహిళలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెరుచుకోనున్న హర్మూజ్ జలసంధి

విస్తృత చర్చలు జరిపాయి. హర్మూజ్ జలసంధి మార్గం గుండా నౌకల రాకపోకలను పునరుద్ధరించే విషయంపై టెహ్రాన్‌కు వెళ్లిన ఒమన్ ప్రతినిధుల బృందం రెండు రోజుల పాటు ఇరాన్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘేయీ అధికారికంగా ధ్రువీకరించారు. ఒమన్‌తో జరిగిన చర్చల్లో కొంత పురోగతి సాధించామని చెప్పారు. అయితే, తీరప్రాంత దేశాల సార్వభౌమాధికారానికి నష్టం వాటిల్లకుండా, హర్మూజ్ గుండా వాణిజ్య నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలన్న దానిపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు బఘేయీ పేర్కొన్నారు. సాంకేతిక, రాజకీయపరమైన అంశాలపై ప్రధానంగా చర్చలు జరిగినట్లు చెప్పారు. అయితే హర్మూజ్ జలసంధి మార్గం గుండా వెళ్లే నౌకలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని, అదే సమయంలో చర్చలు కొనసాగుతాయని ఇస్మాయిల్ బఘేయీ స్పష్టం చేశారు. మరోవైపు, హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలకు సేవా రుసుములు విధించడంపై చర్చిస్తామని ఒమన్, ఇరాన్ దేశాలు జూన్‌లోనే ప్రకటించాయి. అది అమెరికాకు రుచించలేదు. దీంతో ఇరాన్‌తో తాత్కాలిక ఒప్పందం కుదిరిన రోజుల వ్యవధిలోనే హర్మూజ్ కేంద్రంగా మరోసారి వివాదం మొదలైంది. హర్మూజ్‌పై పట్టు సాధించేందుకు అమెరికా మరోసారి దాడులు మొదలు పెట్టింది. కాగా, యూఎస్‌ఏ చర్యలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. హర్మూజ్‌ను మూసివేసినట్లు ప్రకటించింది. తమ అనుమతి లేకుండా ఒక్క నౌకను కూడా హర్మూజ్ దాటనివ్వబోమని హెచ్చరించింది. దీంతో హర్మూజ్‌కు మరోవైపు ఉన్న ఒమన్ తీరం గుండా నౌకలు ప్రయాణించేలా అమెరికా ప్రోత్సహించింది. అందుకు ఒమన్ కూడా అంగీకరించింది. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా, కొన్ని రోజులుగా ఇరాన్‌పై అమెరికా దాడులు నిలిపివేయడంతో టెహ్రాన్, మస్కట్ మధ్య చర్చలు ఊపందుకున్నాయి.

మరోవైపు కాస్పియన్ సముద్రంలో ఇరాన్ వాణిజ్యనౌకపై ఉక్రెయిన్ అనూహ్యంగా దాడి చేసింది. ఈ దాడిలో ఇరాన్ నౌక దెబ్బతినగా ఒక నావికుడు మృతిచెందాడు. మరో నావికుడికి గాయాలు అయ్యాయి. అయితే, కాస్పియన్ సీలోని రష్యన్ సైనిక సదుపాయాలు, సరఫరా గొలుసులను లక్ష్యంగా చేసుకునే తాము సుదూరదాడులు చేసినట్లు కీవ్ తెలిపింది. ఈ దాడిలో ఇరాన్‌తో సంబంధం గల సైనిక సరకు రవాణా నౌకలు సహా ఓ యుద్ధనౌకను లక్ష్యంగా చేసుకున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. తమ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ దాడి చేయడాన్ని ఇరాన్ తీవ్రంగా పరిగణించింది. ఈ దాడిని ఐక్యరాజ్యసమితి నియమావళికి విరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. ఈ దాడికి ఉక్రెయిన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. తమ జాతీయ ప్రయోజనాలు, భద్రతను కాపాడుకోవడానికి వెనుకాడేది లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ఈ మేరకు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. రష్యా- ఉక్రెయిన్ సంఘర్షణలో ఇరాన్ ఎన్నడూ జోక్యం చేసుకోలేదని గుర్తుచేసిన అరాఘ్చీ ఈ నేరపూరిత, రెచ్చగొట్టే చర్యకు ఉక్రెయిన్ పాలకలను జవాబుదారీగా నిలబెట్టాలని ఐరాస, ఐరోపా దేశాలను కోరారు. ఈ దాడి చేయడం ద్వారా ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ఆర్టికల్ 2(4)ను ఉక్రెయిన్ ప్రత్యక్షంగా ఉల్లంఘించిందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అలాగే, ఈ చర్య ప్రాంతీయ అస్థిరతకు దారి తీస్తుందని పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తమ పాత్ర ఏమీ లేదని, తాము ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని ఇరాన్ పునరుద్ఘాటించింది. ఉక్రెయిన్ చర్యలపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో పాటు యూరోపియన్ యూనియన్, ఇతర ఇతర సభ్య దేశాలు ఖండించాలని ప్రకటనలో అబ్బాస్ అరాఘ్చీ పేర్కొన్నారు. భవిష్యత్‌లో పరిస్థితి తీవ్రతరమైతే ఉక్రెయిన్, దానికి మద్దతు ఇస్తున్న దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ఎల్‌నినోను దృష్టిలో పెట్టుకుని సాగు చేయాలి

### రైతు వేదికల్లో అందుబాటులో నాణ్యమైన విత్తనాలు
### రైతులకు సూచించిన వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి

హైదరాబాద్,జూలై27(ప్రజాజ్యోతి): ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ సూచించారు. ముఖ్యంగా పాడి రైతులు పశుగ్రాస అవసరాల కోసం మేత జొన్న సాగు చేపట్టాలని తెలిపారు. అలాగే నగరానికి సమీప ప్రాంతాల్లోని రైతులు కూరగాయల సాగు చేపట్టడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని ఫరూఖ్‌నగర్ మండలం వెల్జర్ల గ్రామ రైతు వేదికలో నిర్వహిస్తున్న విత్తన మేళాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు, వర్షాభావ పరిస్థితులపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతు వేదికల్లో కందులు, పెసలు, మినుములు, కూరగాయల విత్తనాలు, మేత జొన్న విత్తనాలు తదితర నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు. ఈ విత్తన మేళ 29 వరకు రైతులకు అందుబాటులో ఉంటుంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రాంత పరిస్థితులకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అనంతరం వెల్జర్ల గ్రామంలోని వ్యవసాయ పొలాలను సందర్శించిన వ్యవసాయ శాఖ కార్యదర్శి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సాగు పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టి లాభదాయక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, స్థానిక అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## అయోధ్య విరాళాల చోరీ కేసు

### నివేదిక సమర్పించాలన్న సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,జూలై27(ప్రజాజ్యోతి): అయోధ్య రామమందిర విరాళాల చోరీ ఆరోపణల సంబంధిత కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. కేసు దర్యాప్తు పారదర్శకంగా, సమగ్రంగా చేపట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లో ఫోరెన్సిక్ ఆడిటర్‌ను తప్పనిసరిగా చేర్చాలని ఉత్తర్వులిచ్చింది. అలాగే దర్యాప్తు పురోగతిపై కూడా రెండు వారాల్లోగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది. ఈ కేసు విచారణ కోసం ఐజీ కిరణ్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటుచేసినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు విచారణ వేగంగా, నిష్పాక్షికంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది ఆలయానికి వచ్చిన విరాళాల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని కోరారు. అయితే.. ప్రస్తుతం తాము దర్యాప్తును పూర్తి చేయడంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నామని న్యాయస్థానం పేర్కొంది. ఈ నేపథ్యంలో సదరు వివరాలను వెలువరించడంపై ఎలాంటి ఆదేశాలూ ఇవ్వలేదు. సిట్ సమర్పించే నివేదికను పరిశీలించాకే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీంతో ఈ కేసు దర్యాప్తు మరింత వేగవంతం కానుంది.

## ఆ విమాన ప్రమాదం చిన్న ఘటన కాదు

న్యూఢిల్లీ,జూలై27(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన దుర్ఘటనపై రాజ్యసభలో కేంద్రం కీలక వ్యాఖ్యలు చేసింది. తుది నివేదికల విడుదలపై తలెత్తుతున్న ప్రశ్నలపై బదులిస్తూ.. ఈ కేసు దర్యాప్తులో ఎటువంటి ఆలస్యం జరగలేదని స్పష్టంచేసింది. అదేమీ చిన్న సంఘటన కాదని.. అటువంటి భారీ ప్రమాదాల దర్యాప్తును పూర్తి చేయడానికి సమయం పడుతుందని తెలిపింది. భారీ విమాన ప్రమాదాల దర్యాప్తు అనేక అంశాలు.. వేర్వేరు పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని.. అందువల్ల తుది నివేదిక కోసం ఎంత సమయం పడుతుందనే విషయాన్ని ముందుగానే అంచనా వేయడం సాధ్యం కాదని వెల్లడించింది.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికా ఆహార బ్రేక్ ఫాస్ట్

## మధిరలో అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం



శేరిలింగంపల్లి, జూలై 27 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పౌష్టికాహార బ్రేక్‌ఫాస్ట్‌ను అందించడానికి ఖమ్మం జిల్లా మధిరలో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్మించిన అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు.పిల్లల పోషకాహారం,అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలులో హెచ్ కె ఎం సి ఎఫ్ ప్రధాన భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం జిల్లాలోని మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, కల్లూరు, కొణిజర్ల, కుసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లడ, తిరుమలాయ పాలెం, వేంసూర్, వైరా, యర్రుపాలెం అనే 16 మండలాల్లో ఉన్న 879 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 44,107 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. కొత్తగా నిర్మించిన ఈ ఆధునిక సెంట్రలైజ్డ్ వంటశాల నుండి పౌష్టికాహార బ్రేక్‌ఫాస్ట్‌లు పరిశుభ్రంగా తయారై, సమయానికి పంపిణీ చేయబడతాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు, వీరులతో పాటు, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ) అధ్యక్షుడు మరియు అక్షయ పాత్ర ఫౌండేషన్ (తెలంగాణ & ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షుడు పూజ్య సత్య గౌర చంద్ర దాస స్వామీజీ దివ్య సమక్షంలో,ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ప్రత్యేక అతిథులు,దాతలు, ప్రభుత్వ అధికారులు, హెచ్ కెఎంసి ఎఫ్ ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆధునిక సాంకేతికత, ముందస్తు ఆహార తయారీ విధానాలతో కూడిన ఈ అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్, ప్రతి పాఠశాల పనిదినాన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాజా, వేడివేడి, పోషకాహార బ్రేక్‌ఫాస్ట్‌ను సిద్ధం చేసి అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రభుత్వం,హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత చొరవ కింద సంయుక్తంగా చేపట్టిన భాగస్వామ్య ఫలితం.తెలంగాణ ప్రభుత్వం మధిరలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో 8,000 చదరపు అడుగుల షెడ్‌ను కేటాయించగా,ఎస్ సి సి ఎల్ వంటశాల నిర్మాణానికి నిధులు సమకూర్చింది. హెచ్ కె ఎం సి ఎఫ్‌ఈ ఆధునిక సదుపాయాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ పాఠశాల బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం కింద దీనిని నిర్వహించనుంది.ఉప ముఖ్యమంత్రి,ప్రముఖులు విచ్చేసిన సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికారు. ఈ పవిత్ర సేవలో వంటశాల విజయవంతంగా పనిచేయాలని భగవంతుని ఆశీస్సులు కాంక్షిస్తూ నరసింహ హోమం,పూర్ణాహుతితో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం,ఉప ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను అధికారికంగా ప్రజారోగ్య సేవకు అంకితం చేశారు. ఆ తర్వాత ఆఫీస్ బ్లాక్, క్వాలిటీ టెస్టింగ్ లాబొరేటరీని కూడా వారు ప్రారంభించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత, కఠినమైన భద్రతా ప్రమాణాలపై హెచ్ కె ఎం ఎఫ్ కి ఉన్న నిబద్ధతను ఇది తెలియజేస్తుంది. విచ్చేసిన ప్రముఖులు ఆధునిక వంటశాల సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సాంకేతిక ఆధారిత ఆహార ఉత్పత్తి విధానాల గురించి వారికి వివరించారు. ఆటోమేటిక్ కూరగాయల ప్రక్షాళన మరియు కట్టింగ్ సిస్టమ్స్, ఆటోమేటెడ్ కర్రీ తయారీ యంత్రాలు, అధిక సామర్థ్యం గల స్టీమర్లు, సాంబార్ కౌల్డ్రాన్లు, పూర్తి ఆటోమేటిక్ దోశ మరియు పూరీ తయారీ యంత్రాలు, ప్రత్యేక పాల ప్రాసెసింగ్ యూనిట్‌తో సహా ఆధునిక పరికరాల పనితీరును వారు పరిశీలించారు. పెద్ద ఎత్తున బ్రేక్‌ఫాస్ట్ తయారీకి వీలుగా రూపొందించబడిన ఈ ఆధునిక వ్యవస్థలు తాజా, పోషకమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని సమయానికి అందించడానికి తోడ్పడతాయి. పాఠశాలలకు బ్రేక్‌ఫాస్ట్‌ను పంపిణీ చేయడానికి కొత్తగా సిద్ధం చేసిన ప్రత్యేక వాహనాలను కూడా ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు.





## విమానశ్రయ భూ సేకరణ కు రాష్ట ప్రభుత్వం నిధులు విడుదల

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు: మాజీ ఎంపీ సోయం బా పూరావు

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ లో ఏయిర్పోర్ట్ నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీకి





క ట్టు బడి ఈ నిధులు విడుద ల చేశారని మాజీ ఎంపీ సో యం బాపూరావు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత లు తెలిపారు. సోమవారం స్థానిక డిసిసి కార్యాలయం లో పలువురు నాయకుల తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదిలా బాద్ జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చెయ్యా లనే పట్టు ధలతో ఉన్నార న్నారు. గత బి ఆర్ ఎస్ ప్ర భుత్వం 10 యేండ్లు అధికా రంలో ఉన్నప్పటికీ ఆదిలా బాద్ కు, రాష్ట్రానికి చేసిం దేమి లేదని, కానీ ప్రజా ప్రభుత్వం ఆదిలాబాద్ లో వి మానశ్రయం నిర్మించడం జ రుగుతుందన్నారు. దింట్లో భాగంగానే నిధులు విడుద ల చేసిందన్నారు. తాను ఎం పీ గా ఉన్నప్పుడే ఆదిలాబా ద్ కు ఎయిర్పోర్ట్ కొరకు ప్ర ధాని మోడీ కి, కేంద్ర మంత్రు లకు ఎన్నో సార్లు కలిసి వి న్నవించడం జరిగిందని గు ర్తు చేశారు. కానీ స్థానిక బీజే పీ నాయకులు తామే ఏయి ర్పోర్టు తీసికోచ్చామని గొప్ప లు చె ప్పుకోవడం విడ్డురం గా ఉందని వ్యాఖ్యానించా రు. అనంతరం స్థానిక నా యకులతో కలిసి టపాసు లు పేల్చి మిఠాయిలు తిని పించుకొని సంబరాలు చేసు కున్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖాన్, పట్టణ అధ్యక్షులు కిజార్ పాషా, ఆత్మ చేర్మెన్ గిమ్మ సంతోష్, మైనారిటీ చేర్మెన్ షాహిద్, సంజీవ్ రెడ్డి, గోవర్ధ న్ రెడ్డి తదితరులు ఉన్నా రు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కేసీఆర్ పరామర్శ

మొదటిపేజీ తరువాయి..

ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.




## కృష్ణా జలాల్లో వాటాకు ఏపీ డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

విచారణను సెప్టెంబర్ మొదటి వారానికి వాయిదా వేసింది. ఈలోగా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలంటూ కర్ణాటక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కృష్ణా నదీ జలాల వాటాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ట్రిబ్యునల్ తీర్పును కేంద్ర ప్రభుత్వం నోట్గి÷ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పైనే ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## క్షీణిస్తున్న అమెరికా.. ఎయిర్‌డిఫెన్స్ మిస్సైల్స్!!



మొదటిపేజీ తరువాయి..

గల్ఫ్‌లోని యూఎస్ భాగస్వామ్య దేశాలు, కీలక స్థావరాలు ప్రతీకార దాడులకు గురయ్యే అవకాశం ఉందని పెంటగాన్ అధికారులు ట్రంప్‌కు సూచినట్లు అమెరికాకు చెందిన ఓ అంతర్జాతీయ వార్తాపత్రిక రాసుకొచ్చింది.అమెరికా ప్రభుత్వ ఉన్నతాధికారులు, సైనిక కమాండర్ల మధ్య ఇటీవలే రహస్య చర్చలు జరిగాయని అమెరికాకు చెందిన అంతర్జాతీయ వార్తాపత్రిక తన కథనంలో పేర్కొంది. ఆ భేటీలో పశ్చిమాసియా ప్రాంతంలో మోహరించిన పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్లు, ఇతర రక్షణ వ్యవస్థల నిల్వలు తగ్గిపోవడంపై ప్రధానంగా చర్చించారని వెల్లడించింది. ఇటీవలే ఇరాన్ చేపట్టిన డ్రోన్లు, క్షిపణి దాడులపైనా అధికారులు కీలక సంభాషణ జరిపినట్లు తెలిపింది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి అమెరికా రక్షణ వ్యవస్థను ఛేదించుకుని జోర్డాన్‌లోకి దూసుకురావడంతో ముగ్గురు యూఎస్ సైనికుల మరణించారని అధికారులు చర్చించినట్లు నివేదించింది. ఇరాన్‌పై భీకర పోరాటం సాధ్యమే అయినప్పటికీ, అది యూఎస్ సెంట్రల్ కమాండ్‌కు కేటాయించిన ఇంటర్‌సెప్టర్ సరఫరాలపై ప్రమాదకరమైన ఒత్తిడిని పెంచుతుందని అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్ రహస్యంగా సలహా ఇచ్చినట్లు వెల్లడించింది."పశ్చిమాసియాలో ఘర్షణలు తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున అమెరికా అప్రమత్తమైంది. శత్రుదేశ దాడులను ఎదుర్కొనేందుకు పెంటగాన్ ఇటీవలి కాలంలో పశ్చిమాసియాలోకి అదనపు సైనిక బలగాలను, ఆయుధ సామగ్రిని హడావిడిగా పంపింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని దక్షిణ తీరానికి ఇరాన్ సైనిక సామగ్రిని రవాణా చేసే మార్గాలుగా కూడా ఉపయోగపడే, పౌరులు వాడే రైల్వే వంతెనలను అమెరికా దళాలు ధ్వంసం చేశాయి. మిలటరీ ప్లానర్లు ఇంధన కేంద్రాలు, రవాణా మార్గాలు, పికాక్స్ పర్వతం వద్ద ఉన్న ఇరాన్‌కు చెందిన అత్యంత పటిష్టమైన భూగర్భ అణు కేంద్రంతో సహా కీలక మౌలిక సదుపాయాలపై దాడులను విస్తరించాలని కూడా ఆలోచిస్తున్నారు. అయితే ఆయుధ నిల్వలు తగ్గిపోవడంతో అమెరికా వెనక్కి తగ్గింది" అని వార్తాపత్రిక తన కథనంలో నివేదించింది. ఈ ఏడాది ఏప్రిల్ చివరి నాటికే అమెరికా రక్షణ శాఖ ఒక్కొక్కటి 4 మిలియన్ డాలర్లకు పైగా ఖరీదు చేసే 1,200 కంటే ఎక్కువ పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణులను ఉపయోగించిందని అమెరికాకు చెందిన ఓ అంతర్జాతీయ వార్తాపత్రిక తన కథనంలో ప్రచురించింది. దీంతో పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నిల్వలు మరింతగా తగ్గాయని పేర్కొంది. శుక్రవారం మధ్యాహ్నం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ బలగాలు దాడులకు సిద్ధంగా ఉన్నాయని ప్రకటించారని చెప్పింది. అయితే సీనియర్ క్యాబినెట్ అధికారులు, సలహాదారులతో జరిగిన ఉన్నత స్థాయి వ్యూహాత్మక సమావేశం తర్వాత విస్తరించిన దాడులకు అధికారం ఇవ్వకుండా ట్రంప్ చివరికి వెనక్కి తగ్గారని నివేదించింది. హర్మూజ్ జలసంధిలో నౌకాయాన అంతరాయాలకు కారణమవుతున్న ఇరాన్ తీరప్రాంత రాడార్లు, నౌకా విధ్వంసక క్షిపణి స్థావరాలు, నావికాదళ గస్తీ నౌకలను లక్ష్యంగా చేసుకుని బహుళ దశల బాంబుల దాడి కోసం అమెరికా గతంలో ప్రణాళికలను రూపొందించినట్లు స్పష్టం చేసింది. కాగా, ఇరాన్‌పై భీకర దాడుల్ని చేపట్టే విషయాన్ని పరిశీలిస్తున్నామని డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం తెలిపారు. ఈ దాడులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మరోవైపు, ఇరాన్‌కు ఆయుధాలు అమ్మవద్దని చైనా, రష్యాకు వార్నింగ్ ఇచ్చారు. అయితే ట్రంప్ బెదిరింపులపై ఇరాన్ విరుచుకుపడింది. అమెరికా బెదిరింపులకు తలొగ్గబోమని పేర్కొంది. బల ప్రయోగం, ఒత్తిడికి ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించబోమని వెల్లడించింది.



## సింగరేణిని భ్రష్టు పట్టించిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్‌ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాక్‌ను కూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక్‌ను వేలంలో ఉంచామని తెలిపారు.

అయితే ఈ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో టెండర్ నుంచి తప్పుకుని, ఆ బ్లాకులు సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967